


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

# గుంటూరు పల్నాడు

శుక్రవారం 21 నవంబర్ 2025 - పేజీలు 10


# పరీక్ష ఫీజు పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు..!

- ప్రభుత్వం నిర్ణయించిన పరీక్ష ఫీజు రూ.125
- కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్నది రూ.1100
- ప్రైవేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్నది రూ.1000
- విద్యాశాఖ కమిషనరేట్ హెచ్చరికలు అమలాయ్యేనా..?



గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ : "గుంటూరు జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల పేరుతో విద్యార్థుల వద్ద నుండి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదనంగా డబ్బులు వసూలు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామమాత్రపు విచారణతో సరిపెడుతున్నారు. జిల్లాలో 542 పాఠశాలల నుండి 31,239 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉన్నారు. గుంటూరు నగరంతో పాటు అనేక పాఠశాలల యాజమాన్యాలు రూ.125 ఫీజు కంటే అదనంగా వసూలు చేస్తున్నారు. సుమారు 1100 వరకు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నప్పటికీ కనీస చర్యలు కనిపించడం లేదు. పాఠశాలల నిర్వహకులే నేరుగా ఆన్లైన్ ద్వారా ఫీజులు చెల్లించాల్సి ఉండడంతో విద్యా సంస్థలు అడిగినంత ఇచ్చుకుపోక తప్పని పరిస్థితి విద్యార్థుల కు, వారి తల్లిదండ్రులకు ఏర్పడింది. అక్రమ వసూళ్లపై విద్యాశాఖ అధికారులు ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం"..

ప్రతియేటా 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల నుండి ప్రభుత్వానికి కట్టాల్సిన ఫీజులకు అదనంగా భారీ ఎత్తున వసూలు చేయడం విద్యాశాఖ అధికారులకు పరిపాటిగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. అనేక ఫిర్యాదులు కమిషనరేట్ కు చేరడం, ఆ ఫిర్యాదులలో వాస్తవాలు కూడా ఉండడంతో కమిషనరేట్ కార్యాలయం అధికారులు ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థులు నిర్వహించే ఫైనల్ ఎగ్జామ్స్ ఫీజుల వసూలు విషయంలో కఠినంగా వ్యవహవరించాలని భావించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు ఒక లెక్క ఈ ఏడాది నుంచి మరో లెక్క అంటూ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం అధికారులు ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలిపి వెబ్ కాన్ఫరెన్స్ లోనే తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం జరిగినది. అదనంగా పదవ తరగతి విద్యార్థుల నుండి ఫైనల్ ఎగ్జామ్స్ పేరుతో ఫీజులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సదరు పాఠశాలలపై సుమారు 10 లక్షలరూపాయల వరకు జరిమానాలు వేయాలని విద్యాశాఖ కమిషనరేట్ కార్యాలయం అధికారులు నిర్ణయించడం ఈ మేరకు జిల్లా అధికారులకు మండల స్థాయి అధికారులకు వెబ్ మీటింగ్లో పలు సూచనలు కూడా చేసినట్లుగా తెలుస్తోంది. అయినప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు, ప్రైవేటు




వివరాలు 5లో...



# ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తాం

- 50మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- రైతులు ధాన్యం నష్టానికి అమ్ముకోవద్దు - మంత్రి నాదెండ్ల

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు మరియు వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాలతో కలసి రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును గురువారం ప్రారంభించారు. అనంతరం దావులూరు గ్రామంలో వేణుగోపాల స్వామి దేవస్థానంలో నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో కొల్లిపర మండలంలోని స్థానికంగా వున్న వ్యాపారులకు ధాన్యం విక్రయించడం జరిగేదని, కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న కష్టాలను గుర్తించిందన్నారు. దానిలో మార్పు తేవడానికి అనేక సంస్కరణలు తెచ్చామన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన

5 లో

# చినకాకాని చెరువులో ఆక్రమణలకు బ్రేక్

**-హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**




సూర్య ఎఫెక్ట్

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చినకాకాని చెరువు ఆక్రమణలకు గురౌతుందని నేటి దినపత్రిక సూర్య జిల్లా టాబ్లాయిడ్ లో గురువారం వచ్చిన కబ్జాకోరల్లో చిన కాకాని చెరువు కథనానికి ఎంటీఎంసీ అధికారులు స్పందించారు. వెంటనే చెరువు ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చెరువు ప్రాంతాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ అలీం బాషా హెచ్చరించారు. కాగ ఆక్రమణలపై ఎవరిపైనైనా కేసులు నమోదు చేశారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

# వరి కోతలను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ అన్సారియా**

కొల్లిపర, మేజర్ న్యూస్: కొల్లిపర మండలం దావులూరు గ్రామ పరిసర ప్రాంతాలలోని పొలాలలో జరుగుతున్న వరి కోత పనులను జిల్లా కలెక్టర్ తమీము అన్సారియా పరిశీలించారు. దావులూరు గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మనోహర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న వరి కోత పనులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను

వివరాలు 5లో...

# విద్యుత్తు సమస్యలపై దృష్టి సారించండి

- పీఎం సూర్యఘర్ పై వినియోగదారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించండి
- విద్యుత్తు లైన్ల మరమత్తులు, అంతరాయాలలో నివారణల లో నిర్లక్ష్యం వహించవద్దు
- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** విద్యుత్తు సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపేలా దృష్టి సారించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి జిల్లా విద్యుత్తు శాఖ అధికారులకు ఆదేశించారు. గురువారం జొన్నలగడ్డ లోని విద్యుత్తు జిల్లా కార్యాలయం లో పల్నాడు జిల్లా అధికారి సూపరిండెంటింగ్ ఇంజినీర్ డా.ప్రత్తిపాటి విజయకుమార్ అధ్యక్షతన పల్నాడు సర్కిల్ సమీక్షనమావేశం నిర్వహించారు. ఈ

5 లో



# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్..!

- సమస్యలపై నిర్లక్ష్యం తగదు ..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, అధికారుల స్థాయిలోనే సమస్య పరిష్కారం కావాలని సూచించారు.

**ప్రజాదర్బార్ కు 35 అర్జీలు..**



ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజలు 35 అర్జీలు అందించారు. వీటిల్లో దాదాపు ఎక్కువ శాతం వైసీపీ హయంలో జరిగిన భూకబ్జాలు, భూముల మాఫియా, స్థల వివాదాలు, కొత్త పింఛన్లు అందించాలని, ఇంటి ముందు బజారు ఆక్రమణ చేసుకొని బెదిరిస్తున్నారని వంటి పలు అంశాలపై కక్షిదారులు అర్జీల రూపంలో ఫిర్యాదులు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరిష్కరానికి సంబంధిత అధికారులకు సూచించారు. తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన దుగ్గిరాల శాఖ గ్రంథాలయ వారోత్సవాలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాల శాఖ గ్రంథాలయం లో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా. ఏర్పాటైన సభలో. పలువురు అతిథులు పాల్గొని గ్రంథాల యా ల ప్రాముఖ్యత గురించి విద్యార్థునులకు వివరించారు. విశ్రాంత ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాద్, అధ్యక్షత వహించగా రెవెన్యూ అధికారి ఐ. సునీత, మండల విద్యా వనరుల అధికారులు కే. శ్రీనివాసరావు, కె. లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శోభాదేవి హాజరైనారు .వారోత్సవాల సందర్భంగా విద్యార్థ నులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొం దిన విజేతలకు దోస్త్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించి మెమొంటోల్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో. దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కే. సుబ్రహ్మణ్యేశ్వర రావు ,జంపాల సాంబశివరావు, గద్దె .రవీంద్ర ,గ్రంథాలయ పాఠకులు ఏ. భూషయ్య ,గ్రంథాల య ఇన్చార్జి బి . జ్యోతి, విద్యార్థ నులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ నికేతన్ ప్రకాశరావుకు ఘన నివాళి




**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక బోస్ రోడ్ లో గల నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డివి ప్రకాష్ రావు పార్థీవ దేహాన్ని గురువారం నెహ్రు నికేతన్ ఆవరణలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. మాజీ శాసనసభ్యులు శివకుమార్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేసన్న శంకర్రావు, విఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ఏఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ చ%శీ%ద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్, కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బి. పోతిరెడ్డి, సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ సూరజ్ మోహన్, నవోదయ పాఠశాల నిర్వాహకులు రాంబాబు ,రోటరీ చంద్రశేఖర్ రెడ్డి, మాంటిసోరి విద్యాసంస్థల ప్రిన్సిపల్ జేమ్స్ మోర్ లే, వైద్యులు డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్ రాధిక ,డాక్టర్ యశ్వంత్, డాక్టర్ శ్యాం ప్రసాద్ ,డాక్టర్ హర్ష, కఠారి హరీష్, పలు ప్రైవేటు పాఠశాలల అధినేతలు, నెహ్రూ నికేతన్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు ప్రకాష్ రావు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు బిక్షపతి బజార్ లోగల స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని ప్రకాశరావు కుమారుడు మురళి కాంత్ వి దాసరి తెలిపారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 20 : పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉద్యోగ కల్పన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ ఎస్ డి సి) పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ఈ నెల 20వ తేదీ నుండి30-11-25 తేదీ వరకు పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు దరఖాస్తు స్వీకరిస్తున్నారు. గురజాల నియోజకవర్గం పరిసర ప్రాంత యువత యువకులు అందరూ 10 పైన చదువుకున్నటువంటి 16 నుండి 40 సంవత్సరముల వయసుగల నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరుచున్నారు. ఔత్సాహిక యువతి, యువకులు ముందుగా క్రింది తెలిపిన కాంట్రాక్ట్ డీటెయిల్స్ పి శ్రీకాంత్ 9492158153, ఎస్.కె నాగూర్ మస్తాన్ 9347985502 నెంబర్స్ కి సంప్రదించ గలరు. కోర్సు వివరములు: 1, ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ కంప్యూటర్ 2, ఎం ఎస్ ఆఫీస్ కాలా వ్యవధి 3 నెలలు. తీసుకురావాల్సిన సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు, చదువుకున్న మార్క్స్ మెమో, వాసు సైజు ఫొటోస్ రెండు, నోట్ పైన తెలిపిన అన్ని జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు

# జిఎంసి కార్మిక, ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్

– కమిషనర్ పులి శ్రీనివాసరావు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిఎంసి కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు ఈ నెల 21న (శుక్రవారం) సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల వారీగా కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు గ్రీవెన్స్ నిర్వహించనున్నామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో కార్మికులు ప్రధానంగా పిఎఫ్, ఈఎస్ఐ, రుణాలు, ఆప్కాస్ తదితర అంశాలపై, ఉద్యోగులు సమస్యలపై ఎదురవుతున్న అర్జీలను గ్రీవెన్స్ లో అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శివాయమ్మ మృతికి కోడెల సంతాపం



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పెట్లూరివారిపాలేనికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు బొల్లా శివాయమ్మ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేటకు చెందిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ గ్రామానికి బయలుదేరి వెళ్లారు. శివాయమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి పార్టీతో పాటు తాను కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట కూటమి నేతలు ఉన్నారు. అదేవిధంగా రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిగురుపాటి ఆదినారాయణ మరణించారని కార్యకర్తల ద్వారా సమాచారం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నేడు నరసరావుపేటలో ప్రజా వేదిక

**నరసరావుపేట, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు గురువారం ప్రకటనలో తెలిపారు. క్యాంపు ఆఫీసులో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బిఎల్వోలుగా ఇతర శాఖల
# ఉద్యోగులను నియమించండి

– షేక్ అబ్దుల్ రజాక్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పి ఎల్ వోలుగా ఇతర శాఖల అధికారులు నియమించాలని అబ్దుల్ రజాక్ అన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అనేక సర్వేల విధులు వలన విపరీతమైన పని ఒత్తిడి ఉందని, వీటితో పాటు బూత్ లెవల్ అధికారులుగా కూడా నియమించడం వలన ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, బి ఎల్ ఓ విధులను గతంలో మాదిరిగా ఇతర శాఖ ఉద్యోగులకు, అంగన్వాడీలకు కేటాయించాలని ప్రభుత్వానికి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని కోరారు.




## ప్రతీ ఒక్కరికీ మరుగుదొడ్ల
# అవశ్యకత తెలియజేయాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మరుగుదొడ్ల అవశ్యకతను ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వరల్డ్ టాయిలెట్స్ డే సందర్భంగా జిల్లా పారిశుధ్య కమిటీ రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల విశిష్టతను, ఆవశ్యకతను వివరించాలన్నారు. ఎక్కడా బహిరంగ మలవిసర్జన జరగరాదని చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ నవంబర్ 21 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు మరుగుదొడ్ల మరమ్మతులు, ఇతర నిర్వహణ కార్యక్రమాలు చేపట్టుటకు, డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు మరుగుదొడ్ల సుందరీకరణ అవశ్యకత సర్వే చేపట్టడం, డిసెంబర్ 10వ తేదీన కార్యక్రమం ముగింపు మరియు మరుగుదొడ్ల చక్కటి నిర్వహణ, సుందరీకరణకు అవార్డుల బహుకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 50 మందికి ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం పంపిణీ

**- హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ కింద అమలు చేస్తున్న ఇమామ్, మౌజమ్‌ల గౌరవ వేతన పథకాన్ని సక్రమంగా కొనసాగిస్తూ, ఇటీవల రూ.90 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మొత్తంలో 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బకాయిలు కూడా ఉన్నాయి.ఈ నిధుల ఆధారంగా నరసరావుపేట నియోజకవర్గంలోని 50 మంది ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం నేరుగా ఖాతాల్లో జమ చేశారు. నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా ఇమామ్‌లకు నెలకు రూ.10,000 చొప్పున, మౌజమ్‌లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందజేశారు.డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మైనారిటీ సోదరుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతోంది. గత ప్రభుత్వం వదిలేసిన బకాయిలను కూడా క్లియర్ చేస్తూ, ఈ పథకాన్ని నిరంతరం కొనసాగిస్తున్నాం. నరసరావుపేట నియోజకవర్గంలో అందరికీ ఈ పథకం అమలు అవుతుందని అన్నారు. ముస్లిం మైనార్టీలు భక్తి తో అల్లాను ఆరాధించడానికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ గౌరవ వేతన పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం మైనార్టీ పిల్లలకి చదువుకోటానికి ఆర్థిక చేయూత కల్పించామని, అలాగే నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత డిసెంబర్ 2024లో కూడా ఈ గౌరవ వేతనాన్ని రూ.10,000 (ఇమామ్‌లకు), రూ.5,000 (మౌజమ్‌లకు)గా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో నరసరావుపేట నియోజకవర్గం మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రంలోనే అగ్రభాగంలో నిలిచిందని, ఈ కార్యక్రమానికి హాజరైన ఇమామ్‌లు, మౌజమ్‌లు, మైనారిటీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ని సన్మానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపి కొనియాడారు. కూటమి ప్రభుత్వం చల్లగా ఉండాలని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## నరసరావుపేటలో ప్లాస్టిక్ నిర్మూలన
# అవగాహన కార్యక్రమం

**- నేతృత్వం వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ కవర్ల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం స్వయంగా రంగంలోకి దిగారు. వినుకొండ రోడ్డు బస్టాండ్ ప్రాంతంలోని వ్యాపార సముదాయం, మార్కెట్ యార్డ్ చుట్టుపక్కల ఉన్న షాపులను ఒక్కొక్కటిగా తిరిగి వ్యాపారులతో మాట్లాడుతూ "ప్లాస్టిక్ కవర్స్ వద్దు... జూట్ కవర్స్ ముద్దు" అనే నినాదంతో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, స్థానిక వార్డు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి షాపుకు వెళ్లి వ్యాపారుల చేతుల్లో జూట్ బ్యాగులు అందజేస్తూ, ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను అర్థం చేసుకుని, ప్రతి ఒక్కరూ జూట్, క్లాత్ బ్యాగులు వాడితేనే భవిష్యత్ తరాలకు మనం మంచి వారసత్వం అందించగలం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం పట్టణంలో వ్యాపారుల నుంచి, ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం
# రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# గ్రంథాలయాలు.. సమాజ ఉన్నతికి దిక్సూచి

**ముగిసిన జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు**



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలోని పల్నాడు రోడ్డు నందు గల శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను గ్రంథాలయ అధికారిని యద్దపాటి రాధా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి ఎల్. చంద్రకళ, పల్నాడు జిల్లా ఔషధ నియంత్రణ అధికారి డి. సునీత పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ రోజు కొంత సమయాన్ని గ్రంథాలయమునకు కేటాయించి మీకు నచ్చిన పుస్తకం చదవాలని ప్రతిరోజూ దిన పత్రికలు చదవడం వలన జ్ఞానం పెంచుకోవాలన్నారు. కథలు పుస్తకాలు, చరిత్ర పుస్తకాలు చదవడం వలన పాఠ్యపుస్తకాలలో లేని కొన్ని ప్రశ్నలకు జవాబులు ఉంటాయని తెలిపారు. చరిత్ర పుస్తకాలు చదవడానికి ఆసక్తికారంగాను, కథలు పుస్తకాలు చదవడం ద్వారా నీతి తెలుసుకుంటారని కొన్ని పుస్తకాలు చదువుతున్నప్పుడు మన జీవితంలో ఏదో సాధించాలని కోరిక కలుగుతుందన్నారు. గ్రంథాలయంలో సభ్యత్వం పొంది పుస్తకాలను ఇళ్లకు తీసుకు వెళ్ళి చదువుకోవాలని సూచించారు. సునీత మాట్లాడుతూ, ప్రజల ఉపయోగార్థం అన్ని రకముల పుస్తకాలను ఒకేచోట చేర్చి పరిరక్షించు ప్రదేశమే గ్రంథాలయము అని చెప్పారు. తెలుగులో గ్రంథాలయాల కొరకు ఉద్యమము నడిపి, దానిని వ్యాప్తి చేసిన గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య అని గుర్తు చేశారు. ఆయన తదనంతరం ఉద్యమాన్ని ఉధృతి చేసి వ్యాప్తి చేసిన క్రియాశీలి వెలగా వెంకటప్పయ్య అని వారి కృషి వల్లే నేటి సమాజంలో మనం గ్రంథాలయాలను చూడగలుగుతున్నాం అని పేర్కొన్నారు. చరిత్ర గురించి మనకు లభ్యమయ్యే చోటు ఒక గ్రంథాలయం మాత్రమేనని, గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, గ్రంథాలయాల్లో పురాతన గ్రంథాలు అందుబాటులో ఉంటాయని, నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించి గ్రంథాలయాలను సందర్శించుట, చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. గ్రంథాలయాలు దేశానికి పట్టుకొమ్మలు అని, విద్యార్థులు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. గ్రంథాలయం అంటే గ్రంథాలతో కూడిన ఒక ఆలయం లాంటిది అని తెలియజేశారు.అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చూపించిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదగా బహుమతి ప్రదానం చేశారు.

# 26న జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈ నెల 26వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వి.జ్యోతిబాసు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మొదటి స్థాయి సంఘం (ప్లానింగ్ మరియు ఫైనాన్స్), రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి), నాలుగవ స్థాయి సంఘం (విద్య మరియు వైద్యం), ఏడవ స్థాయి సంఘ (పనులు) సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆధ్యక్షతన చైర్ పర్సన్ ఛాంబర్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. మూడవ స్థాయి సంఘం (వ్యవసాయం) సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ సొంటిరెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ నాన్ ఏసీ మీటింగ్ హాల్లో, ఐదవ స్థాయి సంఘ (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పిటిసి పిల్లి ఉమా ప్రణితీ అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ ఛాంబర్ లో, ఆరవ స్థాయి సంఘ (సాంఘిక సంక్షేమం) సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సీఈఓ ఛాంబర్ లో ఉదయం 10:30 గంటల నుంచి 11:30 వరకు జరుగుతాయని ఆ ప్రకటనలో సీఈఓ పేర్కొన్నారు.

# డిసెంబర్ 9న అవినీతి వ్యతిరేక కవితల పోటీ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవ సందర్భంగా గుంటూరు అమరావతి సాహితీ మిత్రులు, ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ సంయుక్తంగా అవినీతి వ్యతిరేక కవితల పోటీ నిర్వహిస్తున్నారు. అవినీతిని వ్యతిరేకించే ఏ అంశం మీదనైనా కవులు అయిదు పద్యాలు/ ఒక గేయం/ అయిదు మినీ కవితలు / ఒక వచన కవిత పంపించవచ్చు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆమ్ ఆద్మీ పార్టీ ఉపాధ్యక్షులు డా.టి. సేవకుమార్, అమరావతి సాహితీ సంస్థ అధ్యక్షులు డా. రావి రంగారావు పేర్కొన్నారు. ఏదో ఒక ప్రక్రియలోనే కవులు పాల్గొనాలి. ఏ కవిత అయినా 24 పాదాలకు మించకుండా రాయండి. ప్రథమ బహుమతి అయిదు వేలు, ద్వితీయ బహుమతి మూడువేలు, తృతీయ బహుమతి రెండు వేల రూపాయలు. మీ కవితలను 9493686165 వాట్సప్ నంబరుకు నవంబర్ 30లోగా పంపాలి. మీ కవితతో పాటు కవిత పేరు, కవి పేరు, చిరునామా, వాట్సప్ నంబరు, హామీపత్రం, ఫోటో తప్పనిసరి.. తప్పులు లేకుండా యూనికోడ్ తెలుగులో టైప్ చేసి పెట్టాలి. పిడిఎఫ్, ఇమేజ్ మొదలైన ఫైల్స్ ఆమోదించడం కుదరదు. ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు అని వివరించారు.



## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**గురజాల మేజర్ న్యూస్:** ఈరోజు మూడో రోజులో భాగంగా సెర్ప్ అండ్ డి ఆర్ డి ఎ లో గురజాల మండలంలోని వెలుగు సిబ్బంది కార్యాలయంలో పైన తెలిపిన అంశాల మీద శిక్షణ ఇస్తూ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది దీనికిగాను గౌరవ ఏపిఎం మరియు సీసీలు మరియు గ్రామ సమాఖ్య ప్రెసిడెంట్లు మరియు వివోఏలు మరియు ఎమ్మెస్ అకౌంటెంట్ అండ్ ఎల్ సి మండల సమైక్య అధ్యక్షులు కూడా హాజరైడం జరిగినది.



## గురజాల గ్రంథాలయంలో 58వ
# వార్షికోత్సవ ముగింపు వేడుకలు

**గురజాల మేజర్ న్యూస్:** పట్టణంలోని గ్రంథాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం క్విజ్ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని హిమ భార్గవి ఆధ్వర్యంలో బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ మున్సిపల్ చైర్మన్ బడే జానీ అక్షర స్కూల్ స్టాఫ్ అజయ్ శివారెడ్డి శివాని స్కూల్ స్టాఫ్ రోహిత్ మల్లయ్య ఆ స్పోర్ట్స్ స్కూల్ వీరారెడ్డి జడ్పీహెచ్ హై స్కూల్ మల్లికార్జున రావు పుస్తక పంపిణీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, డ్రైన్ మధ్య ఖాళీ లేకుండా చూడాలి

**– కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో నూతన రోడ్లను రోడ్, డ్రైన్ మధ్య ఖాళీ లేకుండా ఎండ్ టు ఎండ్ చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్వీఎన్ కాలనీ, విద్యా నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3, వాసవి నగర్, ఏటుకూరు, జూనం చుందూరు తదితర ప్రాంతాల్లో ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లను ఎండ్ టు ఎండ్ నిర్మాణం చేయడం వలన రోడ్ల పక్కన లో లెవల్ సమస్య లేకుండా, వర్షం నీరు నేరుగా డ్రైన్ లోకి వెళ్లడానికి, ప్రజారోగ్య కార్మికులు రోడ్ శుభ్రం చేయడానికి వీలుగా ఉంటుందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టిన అనంతరం రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు తొలగించాలన్నారు. గుజ్జనగుండ్ల జంక్షన్ వద్ద రోడ్, డ్రైన్ ఆక్రమణలు తొలగించాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ -3లోకి నగరంలోకి వచ్చే పెద్ద వాహనాలను తాత్కాలికంగా మళ్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏటుకూరులో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, ఎస్సీ కాలనీకి సిసి రోడ్, శ్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణంకు సర్వే చేపట్టాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడిపొడిగానే వ్యర్థాలను సేకరించాలని, ప్రజలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం సమయంలో డ్రైన్ల శుభ్రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు వి.శ్రీరాంప్రసాద్, బి.స్మితపద్మజ, డిఈఈలు రమేష్ బాబు, సతీష్ కుమార్, ఎస్ఎస్ ప్రసాద్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైసీపీ సంతకాల పేరిట హడావుడి సిగ్గుచేటు



**తెనాలి, మేజర్ న్యూస్ :** సంతకాల సేకరణ పేరిట స్థానిక వైసీపీ నాయకులు చర్చీలు, మస్జీద్ ల దగ్గర హడావిడి చేయడం సిగ్గుచేటని టీడీపీ క్రిస్టియన్ మైనారిటీ, ముస్లిం మైనారిటీ నేతలు దుయ్యబట్టారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ నేతలు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు దాసరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ స్థానిక వైసీపీ నేతలు చర్చీలు టార్గెట్ చేసి అక్కడ దైవారాధన జరిగే సమయంలో టెంట్లు వేసి హడావిడిగా సంతకాల సేకరణకు పూనుకోవడం ఆక్షేపనీయమని గతంలో ఏ పార్టీ ఇలాంటి పనులు చేసిన సంఘటనలు లేవన్నారు. భక్తికి కూడా రాజకీయ రంగు పులమాలని చూడడం దారుణమని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల మీద అంత ప్రేమ వైసీపీకి ఉంటే గత వైసీపీ పాలనలో పాస్టర్లకు గౌరవ వేతన బకాయిలు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. క్రిస్టియన్ భవనాల నిర్మాణాలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. క్రైస్తవ సమాధుల తోటల సుందరీకరణకు ఎందుకు నిధులు ఇవ్వలేదన్నారు. క్రిస్టియన్ కార్పొరేషన్ నిధులు ఏ దారి మళ్లించారు అనే వాటికి సమాధానం చెప్పి సంతకాలు సేకరిస్తే బావుండేది హితవు పలికారు. పట్టణ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ సంతకాల సేకరణకు మస్జీద్ లను ఎన్నుకోవడం అల్లాహ్ క్షమించడని పవిత్ర మస్జీద్ దగ్గర రాజకీయ పార్టీ సంబంధిత విషయాలు జరగడం తప్పు పట్టే అంశమని అంటూ ముస్లింల మీద అంత ప్రేమ మీకు ఉంటే గతంలో సీఎం హోదాలో జగన్ వచ్చి ముస్లిం ల అభివృద్ధికి విడుదల చేసిన ఫండ్లు ఏమయ్యాయని ముందు ఆ విషయంలో ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. పీపీపీ అంటే ప్రైవేట్,పబ్లిక్, పార్టిష్పేషన్ అని అంతేగాని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తాం అనే అర్థం కాదని ముందు ఈ విషయం వైసీపీ నేతలు తెలుసుకోవాలని గత మీ ప్రభుత్వంలో కడతామని చెప్పిన మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాయో కూడా తెలిదని అటువంటి మీరు ఇప్పుడొచ్చి కూటమి ప్రభుత్వం మీద బురద జల్లితే ప్రజలు నమ్మరని అంటూ భక్తికి రాజకీయ రంగులు రాయొద్దని అన్నారు. కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్,పాస్టర్లు బాబూరావు, చిట్టిబాబు, స్టీఫెన్, శాంసన్, ఐజాక్ ముస్లిం మైనారిటీ నేతలు షేక్ నాగూర్, కరిముల్లా, పఠాన్ నాగూర, ఇర్ఫాన్, నాగూర్ బాజీ, అల్లభక్షు, అలీ ఖాన్, సోను పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.



# చీరల పంపిణీ కార్యక్రమం

**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డులో గల శ్రీ భగవాన్ సత్యసాయి బాబా దేవాలయం నందు బాబా వారి 99 వ జన్మదినం సందర్భంగా నిరుపేదలైన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త చిన్న సుబ్బారావు పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరు శశి , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ , జూలకంటి సుబ్రహ్మణ్యం, పసుమర్తి సుబ్రమణ్యం , మాజీ కౌన్సిలర్ షేక్ ఫరీద్ మేస్త్రి ,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వర్తింప చేయాలి

**– జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ కౌలురైతులకు వర్తింప చేసి ఆదుకోవాలని కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు. గురువారం 2/7 బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం నూటికి 70 శాతం భూమిని సాగుచేస్తున్న కౌలురైతులకు వర్తింప చేయకుండా వుండటం సరికాదన్నారు. తాము అధికారంలోకి వస్తే యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేస్తామని అధికార, ప్రతిపక్ష పార్టీలు వాగ్దానం చేశాయని కాని ఆచరణలో వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. కౌలురైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు చేసి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర, మద్దతు ధరలు లేక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల సాగుభూములు కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం జరిగే భూసేకరణకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, గుంటూరు ఛానల్ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొట్లరామకృష్ణ, మన్నవ నాగమల్లేశ్వరరావులు మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, సిసిఐ కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం పేరుతో రైతుల ప్రత్తిని త్రిప్పి పంపడం సరికాదని ప్రభుత్వం నిర్ణయించి మద్దతు ధరకు ప్రత్తిని కొనగోలు చేయాలని కోరారు. రైతు మిత్ర గ్రూప్ల ద్వారా కౌలురైతులకు వ్యక్తిగత ఋణాలు ఇవ్వాలని, ఋణాల మంజూరులో రిజర్వ్ బ్యాంకు నిబంధనలు అమలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు పి.కృష్ణ, వై.నాగేశ్వరరావు, నల్లపు నిలాంబరం తదితరులు పాల్గొన్నారు.

# 26 న గుంటూరులోని ఐటిఐ శిక్షణా కేంద్రంలో జాబ్ మేళా

**– జిల్లా నైపుణ్యాభివృద్ది అధికారి కొండా సంజీవరావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదని, దీనిలో భాగముగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ది అధికారి కొండా సంజీవరావు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ, ఆధ్వర్యంలో ఈ నెల 26-11-2025 న గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ డి ఎల్ టి సి,/ ఐటిఐ శిక్షణ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు గుంటూరు జిల్లాలో గల వివిధ సోలార్ బేస్డ్ కంపెనీలు నందు మార్కెటింగ్, ఇన్స్టాలేషన్, సర్వీస్ టెక్నీషియన్ల వంటి స్థానాల్లో పనిచేసే అవకాశాలను కల్పించడం కోసం ఉద్దేశించబడింది. ఈ జాబ్ మేళా కు ఐటిఐ ఎలక్ట్రీషియన్ కోర్సు పూర్తి చేసిన లేదా గ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందిన 18-35 సం॥ల వయసు గల నిరుద్యోగ యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలన్నారు. గుంటూరులోని కలెక్టర్ ఆఫీస్ రోడ్ లో పోస్ట్ ఆఫీస్ పక్కన, ఐటిఐ శిక్షణా కేంద్రం నందు సంప్రదించాలని అదనపు వివరాలకు నరేష్ డి ని 986-636-6187, కృపానందం ఎన్ ని 958-179-4605 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.inఅనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు టోల్ ఫ్రీ నంబర్: 9988853335, 8712656686, 8790118349, 8790117279 మరియు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ సుకోవచ్చు అని గమనించగలరు. 26-11-2025 న సమయం : ఉదయం 10:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వూలు జరుగుతాయన్నారు.

# లాలుపురంలో భారీ అన్నదాన కార్యక్రమం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం శివాలయం లో గురువారం కార్తీక మాసం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం చివరి రోజు కావడంతో శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకారాలను జరిపారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ తన్నీరు సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామంతో పాటు గుంటూరు నగర ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చశారు.



# ప్రజా దర్బార్ లో సమస్య పరిశీలన

**మాచవరం మేజర్ న్యూస్:** మాచవరం మండలం శ్రీ రుక్మిణి పురం గ్రామ సర్వేనెంబర్ 46/3 నందు య 29.55 సెంట్లలో సుమారు య 4.90 సెంట్లు భూమి సుమారు 1978లో గ్రామ కంఠం నుండి భూ స్థితిగతులు మార్చి కొంతమంది నిరుపేదలు ఎస్సీ కులమునకు చెందినవారికి డీకే పట్టాలు ఇచ్చి ఉన్నారని, ప్రస్తుతం రీ సర్వే నందు రైతులు యొక్క వివరణ పరిగణలోనికి తీసుకోకుండా రీ సర్వే నందు గ్రామకంఠంగా నమోదు చేయుట వెబ్ లాండ్ నందు తొలగించుట నందు పేరు తొలగించుట రైతులు వారి యొక్క భూములు వెబ్ ల్యాండ్ నమోదు చేయవలెనని గురజాల శాసనసభ్యుల యరపతినేని శ్రీనివాసరావుకు ప్రజాదర్బార్ నందు సమస్య పరిష్కరించవలసినదిగా ఇచ్చిన వినతిపై శాసనసభ్యులు ఆదేశాలను గురువారం శ్రీ రుక్మిణి పురం నందు గ్రామకంఠముగా చూపబడిన భూమిని రైతులు పండించుకొనుచున్న వారి స్వాధీనంలోని ఉన్న భూమిని తాసిల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు మాచవరం ప్రజాదర్బార్ లోని అర్జీ పై విచారణ ,సదరు భూమిని తనిఖీ చేయడమైనది తెలిపారు.

# పరీక్ష ఫీజు పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు..!

మొదటి పేజీ తరువాయి




విద్యాసంస్థలు ప్రతి ఏటా వసూలు చేసే విధంగానే 2026వ సంవత్సరంలో నిర్వహించబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకై ఫీజుల పేరుతో దాదాపుగా 1:10 నిష్పత్తిలో ఒక్కొక్క విద్యార్థికి 125 రూపాయల ఫీజుకు గాను 1100 రూపాయల వరకు ఫీజుల పేరిట గుంటూరు జిల్లాలో వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు నేటి దినపత్రిక సూర్య కార్యాలయానికి అందాయి. ఇంత భారీ మొత్తంలో ఫీజులు ఎందుకు అని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులకు హాజరు శాతం తగ్గిందని, పరీక్షలు నిర్వహించే కేంద్రాలు దగ్గర్లో వేయించుకునేందుకు కొంచెం ఖర్చు పెట్టాల్సి ఉంటుందని అదనంగా వసూలు చేసిన దానికి సమాధానం ఇస్తున్నారని తెలిసింది.

### పదవ తరగతి పరీక్ష ఫీజు వివరాలు ఇలా..

నవంబర్ నెల 25వ తేదీ వరకు పదవ తరగతి విద్యార్థులు రూ.125 పరీక్ష ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. నవంబర్ 26 నుండి డిసెంబర్ మూడో తేదీ వరకు రూ.50 అదనపు రుసుముతో చెల్లించవచ్చు. డిసెంబర్ 4 నుండి 10వ తేదీ వరకు రూ.200 అదనపు రుసుముతో చెల్లించవచ్చు. డిసెంబర్ 11 నుండి 15వ వరకు రూ.500 అదనపు రుసుముతో చెల్లించవచ్చు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వారు ప్రభుత్వం వారి పేర్కొన్న ఆన్లైన్లోనే ఈ ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. రెగ్యులర్ విద్యార్థులు రూ.125 ఫీజు, గతంలో పరీక్షలు రాసి ఫెయిల్ అయిన వారు మూడు సబ్జెక్ట్ లోపు ఉంటే రూ.110 మూడు సబ్జెక్టుల పైన ఉంటే మోడీ రూ.125 ఒకేషనల్ స్టూడెంట్స్ అదనంగా రూ.60 ఏజ్ కండిషన్ స్టూడెంట్స్ రూ.300 చెల్లించాల్సి ఉంటుంది.

### ఎంఈఓలతో విచారణ చేపిస్తున్నాం
**– డిఈఓ సి.వి రేణుక**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు అదనంగా వసూలు చేసినట్లయితే సదరు విద్యాసంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కమిషనరేట్ కార్యాలయం నుండి తమకు ఆదేశాలు ఉందా అని జిల్లా విద్యాశాఖ అధికారిని సివి రేణుక నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో వెల్లడించారు. ఫీజులు అదనంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై పెదవడ్లమూడి పొందూరు లోని పాఠశాలల్లో విచారణ చేయించాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశించడం జరిగింది అన్నారు. ఏ జిల్లాలోని ఏ ఒక్క పాఠశాలలోనైన విద్యార్థుల వద్ద నుండి పరీక్ష ఫీజు పేరుతో రూ.125 మించి వసూలు చేసినట్లయితే అట్టి పాఠశాలలపై సుమారు రూ.10 లక్షల వరకు ఫైన్ వేయడానికి కూడా వెనకాడబోమని ఈ మేరకు ఉన్నది అధికారుల ఆదేశాల ఉన్నాయని డి ఈ ఓ సి వి రేణుక వెల్లడించారు.

### సాధారణ ఎంక్వయిరీతో సరిపెట్టతున్న అధికారులు..

గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 542 పాఠశాలలలో 31,239 మంది విద్యార్థులు 2026 సంవత్సరానికి గాను 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా విద్యాశాఖ అధికారులు లెక్కలు వెల్లడిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలలో ఈ విద్యార్థులు ఉన్నట్లుగా గుర్తించినప్పటికీ ఒక్కొక్కరు ఒక్కొక్క ఫార్మేట్ లో ఫీజులు వసూలు చేసేందుకు ప్రణాళికలు రచించుకున్నట్లుగా తెలుస్తోంది. సగం మంది విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్కాసగం మంది విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలోనే చదువుతున్నట్లుగా తెలుస్తోంది. కార్పొరేట్ విద్యాసంస్థలలో చదివే 10వ తరగతి విద్యార్థులలో ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1100 చొప్పున వసూలు చేసినట్లుగా ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే పదవ తరగతి విద్యార్థుల నుండి పరీక్ష ఫీజుల పేరుతో 1000 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన 125 రూపాయల మాత్రమే వసూలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వస్తున్న ఫిర్యాదులపైన, అలాగే మరి కొందరు వ్యక్తులు పదవ తరగతి విద్యార్థుల నుండి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారని పలు పాఠశాలల నిర్వహణ తీరుపై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా నామమాత్రపు విచారణ తో సరిపెట్టినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### వడ్లమూడివని ఓ ప్రైవేటు హైస్కూల్లో 1000 రూపాయలు వసూలు..

నారాకోడూరు గ్రామానికి చెందిన ఓ విద్యార్థి చేబ్రోలు మండలంలోని పెద వడ్లమూడిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో డైలీ సర్వీస్ చేస్తూ పదవ తరగతి చదువుకుంటుంది. సదరు విద్యార్థిని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిమిత్తం వెయ్యి రూపాయలు చెల్లించాలని, పరీక్ష తేదీ దగ్గర పడిందని నాలుగు రోజుల క్రితమే విద్యార్థులకు సమాచారం ఇవ్వడం జరిగింది. వెను వెంటనే సదరు విద్యార్థి పాఠశాలలో చెప్పిన పరీక్ష ఫీజు మొత్తాన్ని తీసుకువెళ్లి చెల్లించడం జరిగింది. ఈ విషయాన్ని నేటి దినపత్రిక ప్రతినిధుల ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారులకు సదురు విద్యార్థి పేరు రాకుండా ఫిర్యాదు చేయాలని విన్నవించుకోవడమూ జరిగినది. సదరు విద్యార్థి కట్టిన ఫీజు అంశంపై సదురు పాఠశాల యాజమాన్యంతో నామమాత్రంగా చర్చించి అదనపు ఫీజులు వసూలు చేయలేదని చెప్పి జిల్లా విద్యాశాఖ అధికారులు చేతులు దులుపుకున్నట్లుగా విమర్శలు ఉన్నాయి.

### పొన్నూరు శ్రీ చైతన్యలో రూ 1100 పరీక్ష ఫీజు వసూలు..

పొందూరులోని బాపట్ల రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ స్కూలు సమీపంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలో చేబ్రోలు కు చెందిన విద్యార్థిని నుండి 1100 రూపాయలు పదవ తరగతి పరీక్షల నిర్వహణ నిమిత్తం ఫీజు రూపంలో వసూలు చేయడం జరిగినది. పేద కుటుంబానికి చెందిన సదరు విద్యార్థిని వారి కుటుంబ సభ్యులలో ఒకరిగా ఉన్న వారి పెదనాన్న ద్వారా శ్రీ చైతన్య ఫీజుల దోపిడీ గురించి పత్రికా విలేకరులకు సమాచారం అందించారు. తమ పేర్లు బయట పెట్టొద్దని సూచిస్తూ అధికారులను తమ పాఠశాలకు పంపించి విద్యార్థులతో విడివిడిగా మాట్లాడించి విచారణ జరిపించేలా చూడాలని వేడుకోవడం జరిగినది. అలా చేసినప్పుడే విద్యార్థులు నిజాలను బయటపెట్టే అవకాశం ఉందని 18 25 రూపాయలకు గాను 1100 రూపాయలు వసూలు చేయడం దారుణంగా భావించి ఫిర్యాదు చేస్తున్నట్లుగా వెల్లడించింది. తాను చేబ్రోలు నుండి ప్రతిరోజు పొందూరుకు రావడానికి ఛార్జీల రూపంలోనే అదనంగా వసూలు చేస్తున్నారని విద్య కోసం, తన భవిష్యత్తు కోసం తన కుటుంబ సభ్యులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించింది.



## విద్యుత్తు సమస్యలపై దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని, 33 కేవీ, 11 కేవీ, ఎల్ టీ లైన్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు.విద్యుత్తు బకాయిలు వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం విద్యుత్ శాఖ పనితీరుపై చేపట్టిన సర్వేలో సంతృప్తి స్థాయిలో స్పందన వచ్చిందని దానిని నూరు శాతం వచ్చేలా చూడాలని కోరారు. ఆపరేషన్స్, మెయిన్టెనెన్స్‌లో సిబ్బంది పనితీరుపై స్పష్టత ఉండాలని సూచించారు. ఈపనులు త్వరితగతిన పూర్తిచేస్తే మెరుగైన సరఫరా ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం పై వినియోగ దారులకు మెరుగైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎస్సి, ఎస్టీ గృహాలకు ఉచితంగా సోలార్ ప్యానెల్ లను అమర్చే అంశంపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా కుసుమ్ పథకంపై విస్తృత ప్రచారం చేయట్టాలని కోరారు. ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు వినియోగించుకొనేలా చర్యలు చేపట్టాలని ఆయన ఇంజనీర్లను ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు, ఎ.మురళికృష్ణ యాదవ్, టి.వి.ఎస్.ఎన్. మూర్తి, వెంకటేశ్వర్లు, పలనాడు సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సీనియర్ అకౌంట్ ఆఫీసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

రూ.1674 కోట్ల ఆర్థిక ఇబ్బందులున్నా చెల్లింపు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ పండే సన్న రకం బియ్యం 41 వేల పాఠశాల మధ్యాహ్నం భోజన పథకానికి 4 వేల సంక్షేమ పథకాని అందిస్తున్నామని 25 కేజీల రైస్ బ్యాగ్ ని పి.ఆర్. కోడ్ తో అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం 40 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, ఈ సంవత్సరం 51 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు నిర్ణయించామని పేర్కొన్నారు. రైతు ధాన్యం ఏమిల్లరుకైన అమ్ముకోవచునన్నారు. జిల్లాలో 209 రైతు సేవ కేంద్రాలు 49 క్లష్టర్లు వున్నాయని అన్నిటిలో ధాన్యం కొనుగోలు చేయుటం జరుగుతుందన్నారు. 6కోట్ల 54 లక్షల గోతాలు ధాన్యం సేకరణకు సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. దళారులకు 75 కేజీల బస్తా రూ.1400ల నుండి రూ.1430లకు అమ్ముకుంటున్నారని ప్రభుత్వం సాధాన రకం ( కామన్ ) క్వింటా రూ 2369లు, 75 కిలోలు రూ. 1777లు గ్రేడ్ ఏ రకం క్వింటా రూ. 2329లు , 75 కేజీల బస్తా రూ.1792లు కొనుగోలు చేస్తుందని రైతులు నష్టానికి అమ్ముకోకుండా ప్రభుత్వానికి అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కొల్లిపర మండలంలో 14 వేల ఎకరాలు వరి సాగు అవుతుందని, ప్రతి బస్తా, ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందని తేమ 17 శాతం వుండే లాగా చూసుకోవాలన్నారు. ఈ నెల 27, 28 తేదీలలో అల్పపీడనం వున్నదని వాతావరణ శాఖ హెచ్చరిక చేసిందని కోతలకు సిద్ధపడిన వారు రెండు రోజులులోగా కోయాలన్నారు. ధాన్యం సేకరణకు 16 వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని 32 వేల లారీలు, ట్రాక్టర్లుకు, జీపీఎస్ తో సిద్ధం చేయడం జరిగిందని , 6కోట్ల 54 లక్షల గోతాలు సిద్ధం చేశామన్నారు. విత్తనము నుండి విక్రయం దాకా మీతోనే వుంటామని డిశంబరు 31 లక్ష్యంగా నిర్దేశించుకుని రైతు సోదరులు ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్మాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం ఏర్పడిన సమస్యలను అధిగమిస్తూ 100 శాతం ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం 40 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 50 వేల మెట్రిక్ టన్నులు టార్గెట్ గా నిర్ణయించడం జరిగిందని, ఇప్పుడు దానిని 70 వేల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా నిర్ణయించారని, కానీ జిల్లా యంత్రాంగం లక్ష మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గన్ని బ్యాగ్స్ , ట్రాన్స్ పోర్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని కొంత మంది రైతులు వరి కోసే యంత్రాలు తక్కువ గా వున్నాయని చెప్పుతున్నారని, ప్రక్క జిల్లా నుండి తెప్పించాల్సిందిగా మంత్రి సూచించారని అన్నారు. 27, 28 తేదీలలో అల్పపీడనం వున్నదని వాతావరణ శాఖ హెచ్చరిక చేసినందున ముందస్తు చర్యగా రైతులకు టార్పాలిన్ లు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో వుంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్ట పద్మావతి , సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ తులసి , జిడిసి ఏం ఎస్ హరి గోపాల్ , డిఎస్.ఓ కోమలి పద్మ, ఏఎస్.ఓ మనోహర్ , ఏ.డిఏ. విజయ బాబు , కొల్లిపర తాసీల్దార్ సిద్దార్థ, ఇన్ చార్జి ఎంపీడిఓ భార్గవ , దావులూరు సర్పంచ్ అంబటి సంధ్యాదేవి, ఏం.పి.టి.సి బోసు బాబు, తెనాలి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ తోటకూర వెంకట రమణ , జనసేన నాయకులు అడపా నారాయణ రెడ్డి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు దివ్వెల వెంకయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రైతన్నకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం ఆయన మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పాతూరు, చిర్రావూరు గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాలను పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వాట్సప్ లో 7337359375 నెంబర్ కు హాయ్ అని పంపితే చాలని అన్ని సేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు. రైతులు ఏ కేంద్రంలో ఏ రోజు ఏ సమయంలో ఏ రకం ధాన్యం ఎన్ని బస్తాలు ఎక్కడయించదల్చుకున్నారో వివరాలు ఇస్తే స్లాట్ బుక్ అవుతుందని చెప్పారు.

# వరి కోతలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అన్సారియా

మొదటి పేజీ తరువాయి



రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. ముఖ్యంగా వరి కోత యంత్రాల కొరత ఉందని సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వాలని స్థానిక రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ వీలైనంత త్వరలో వరి కోతలు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు. వ్యవసాయ యంత్ర పరికరాల విషయాన్ని పరిశీలిస్తామని అన్నారు. రైతులవద్ద ఉన్న ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని, ఈ విషయంపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మిరపలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ

◆ డాక్టర్ వి సైదా నాయక్ ◆ వై మోహన్ ఉద్యాన అధికారి





**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలంలోని తక్కెళ్లపాడు, రామాపురం గ్రామంలో మిరపలో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వి సైదా నాయక్, సైంటిస్ట్, హెడ్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ జంగమహేశ్వరపురం, గురజాల నుండి హాజరై మిరపలో రసం పీల్చే పురుగులైన నల్ల తామర పురుగు, తెల్ల దోమ, నల్లి, పేను బంక నివారణ చేసుకోవాలని తెలిపారు. నల్ల తామపురుగు నష్టపరిచేవిధానము : తల్లి, పిల్ల పురుగులు ఆకు ఆడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలుగుచేస్తాయి. దీని వల్ల ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకు అంచులు పైకి ముడుచుకు పోతాయి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక, చిన్నవిగా అవటం, మొక్కలు గిడసబారటం, పూత రాలటం, పూత పిందెలుగా మారకపోవడమే కాకుండా, ఆకులు ఇటుక రంగులోకి మారతాయి. సాధారణంగా ఆశించే తామర పురుగుల కన్నా భిన్నమైన తామర పురుగులు మిరప పూతలో 15 నుండి 20 రోజుల వరకు వుండి పూతలోని పుప్పొడి, ఆకులలోని రసమును పీల్చి నష్ట పరుస్తున్నాయి. నివారణ చర్యలు : సామూహికంగా నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో ఎకరమునకు 20 చొప్పున అక్కడక్కడా అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి. అజాడిరక్టిన్ 10,000 పిపియం 2.మి.లీ, 0.5 గ్రా. సర్ఫ్ లేదా ట్రైటాన్ 100% ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. జీవశిలీంద్రనాశినులైన బవేరియా బసియానా 5గ్రా. వర్టిసిలియమ్ లేకాని 5గ్రా, పంచగావ్య 30 మి.లీ.లను లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఆపురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు వివిధ రకాలుగా పనిచేసే పురుగు మందులను ఎకరాకు మార్చి మార్చి వినియోగించుకోవాలి. ఫిప్రోనిల్ 80% WG 40 నుండి 50 గ్రా. ఎకరాకు ఎసిటామిప్రిడ్ 20% ఎస్.పి. 40 నుండి 50గ్రా. ఎకరాకు సైయాంట్రానిలిప్రోల్ 240 మీ.లీ. ఎకరాకు ఇమిడా క్లోప్రిడ్ 40% + ఫిప్రోనిల్ 40% WG 40 నుండి 50 గ్రా. ఎకరాకు కలిపి పిచకారి చేయవలెను. ఉద్యాన అధికారి గురజాల వై మోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుతము మిరప పూత, పింద దశలో ఉంది. సూక్ష్మ పోషక మిశ్రమమైన పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లీటర్ నీటికి ఫార్ములా 4, ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. దీనివలన మొక్క ఎదుగుదల పూత అధికంగా వస్తుంది. ప్రతి ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలు, 20 చొప్పున నీలిరంగు జిగురు భూషణ అట్టలు మిరప తోటల్లో పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అసిస్టెంట్ అగష్టిన్, కవిత, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా గత వారం రోజులుగా దాచేపల్లి పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రంథాలయ కమిటీ సభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.దీనిలో భాగం గా ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్న దాచేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎస్సీ) కు చెందిన 12 మంది విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మోజేస్, గ్రంథాలయ కమిటీ సభ్యులు పార్వతీ లు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆటల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ ను వారు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో దాచేపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు సాంబయ్య,అయా పాఠశాలల ఉపాధ్యాయులు తగరం ఆనంద్ కుమార్, కోసూరి రవికుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పొరుగువారి హక్కుల కోసం దేశవ్యాప్త ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించిన

– షేక్ అబ్దుల్ కరీమ్ జమాత్ అధ్యక్షులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల శాఖ జమాఆతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 21 తేదీ నుండి–30 తేదీ వరకు 10 రోజులపాటు నిర్వహించనున్న పొరుగువారి హక్కుల కోసం పోస్టర్ ను ఆవిష్కరించిన అమీరె ముఖామి జనాబ్ అబ్దుల్ కరీమ్ (అంజుమన్ కమిటీ) పిడుగురాళ్ల ప్రెసిడెంట్ జనాబ్ ఎండీ ఉస్మాన్ మేస్త్రి చేతుల మీదుగా ఉద్యమ (పోస్టర్) కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుంచించుకు పోతున్న మానవ సంబంధాలు పెంపొందించుటకు, ఏకాంత జీవితానికి అలువాటు పడుతున్న ప్రజల్లో పరస్పర మానవ సంబంధాలు పెంచుటకు, ప్రజలలో సామాజిక చింతన కలిగించుటకు జమాఅతె ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21–30 మధ్య "పొరుగువారి హక్కుల ఉద్యమం" నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఇరుగుపొరువారితో సత్సబంధాలు, ఇచ్చిపుచ్చుకునే పూర్వ సాంప్రదాయాలు పరస్పర సహాయసహకారాలు, అన్యోనతలు కలిగించుటకు వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లో తీసుకుని పోతామని, ఖుర్ఆన్ తాకీదు చేసిన, ప్రవక్త ప్రవచనాల్లో ఉద్బోదించిన పోరుగువారి హక్కులు బాధ్యతగా స్వీకరించమని ముస్లిం సమాజాన్ని కోరుతామని, తమ చుట్టుపక్కల ఉన్న అన్ని మతాల వారితో నిష్కల్మష సంబంధాలు కలిగిస్తామని వారు తెలిపారు. ఇరుగు పొరుగు కలిసి ఉండటం ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ ఉద్యమ నిర్వహణకు జనాబ్ యమ్ డి లతీఫ్ కన్వీనర్ గా వ్యవహరిస్తారన్నారు. స్థానికంగా ప్రతీ ఏరియాలో, కళాశాలల్లో, పాఠశాల ప్రాంగణాల్లో పొరుగువారి బాధ్యతలు గుర్తు చేస్తామని, శుక్రవారం ప్రసంగాల్లో, కార్నర్ మీటింగుల్లో పొరుగవారి హక్కులు, సంబంధ బాంధవ్యాల ఆవశ్యకత వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అమీర్ ఏ ముఖామి షేక్ అబ్దుల్ కరీమ్, అంజుమన్ కమిటీ పిడుగురాళ్ల ప్రెసిడెంట్ జనాబ్ యండి ఉస్మాన్ మేస్త్రి, యండి లతీఫ్, యండి ఖయ్యూమ్, షేక్ షుకుర్, షేక్ ఖాసిం, షేక్ జమాల్,ఐవైయమ్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీమ్, షేక్ నబి, షేక్ రవూఫ్, సయ్యద్ మునీర్, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ పరిశీలించిన కమీషనర్



**తెనాలి మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ జాగారపు రామ అప్పలనాయుడు ప్రజారోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి పట్టణంలోని అన్నా క్యాంటీన్ ను సందర్శించారు. స్థానిక బస్టాండ్ వద్దనున్న అన్నా క్యాంటీన్ సందర్శించి అహర పదార్థాల నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ లో సదుపాయాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యత అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. క్యాంటీన్ పరిశుభ్రంగా ఉంచాలని, వినియోగదారులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని సూచించారు.

# శారదా సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం

– తాసిల్దార్ గోపాలకృష్ణ



**తెనాలి మేజర్ న్యూస్ :** శారదా సర్వీసెస్ సొసైటీ పేరుతో డాక్టర్ శారద చేస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందనీయమని తాసిల్దార్ కె వి గోపాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కుటుంబ వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతితో జరుగుతున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం తాసిల్దార్ గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. శారద సొసైటీ నిర్వాహకురాలు డాక్టర్ శారద మాట్లాడుతూ ఇటువంటి ప్రత్యేక వైద్య శిబిరాలు ఆరోగ్య విప్లవానికి నాంది వేయడమే కాకుండా మహిళల ఆర్థిక పురోగతికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అక్టోబర్ ఒకటో తేదీన ప్రారంభమైన ఈ ప్రత్యేక వైద్య కార్యక్రమం డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె అన్నారు. అనంతరం ఆరోగ్య సహిత తెనాలిని సాధించేందుకు తనవంతుగా రూ. 60 లక్షల విరాళం ప్రకటిస్తున్నట్లు ఆమె తెలిపారు. రూ.40 లక్షల విలువైన ఆసుపత్రి సామాగ్రితో పాటు పది లక్షల విలువైన మొబైల్ ఆరోగ్య వాహనము, రూ. 10 లక్షల విలువైన ఆరోగ్య శిబిరా నిర్వహణ అనేది ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు థైరాయిడ్ పరీక్షలు నిమిత్తం నటరాజ్ జ్యువెలర్స్ అధినేత కొత్త మాసు కుమార్, విజయభాస్కర్ తదితరులు రూ. 3 మూడు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పలువురు మహిళలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు మొండిచేయి చూపింది



**కొల్లిపర మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం క్రింద పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం కౌలు రైతులకు మొండి చేయి చూపించందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి విమర్శించారు. గురువారం కొల్లిపర మండలం శివలూరు లో కౌలు రైతులను ఆయన కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చారని విమర్శించారు. ఈ సందర్భంగా దర్శి మరియు దాసు యండపాటి మోషే పిల్లి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఎకరానికి రూ : 30 వేలు ముందస్తు కవులు చెల్లించామని మరో రూ.30 వేలు పెట్టుబడి పెట్టామని తెలిపారు. కౌలు కార్డు లు అందరికీ ఇవ్వలేదని కార్డులు ఉన్నవారికి బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదని వారు తెలిపారు. ప్రైవేటు వడ్డీ నూటికి రూ. 2, రూ.3 పెట్టి సాగు చేస్తున్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ సాగుదారులు గుర్తించి పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి అని శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 58వ గ్రంథాలయ వార్షికోత్సవాలు ముగింపు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం క్విజ్ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని బి.సుజాత ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్కాలర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.జయకృష్ణ, జీ.కే స్కూల్ ఉపాధ్యాయులు వెంకట్రావు, మెయిన్ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం కే .రాం బాబు, దళితవాడ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం.ఎన్.సుజాత, ఎస్టీ, బీసీ పాఠశాల హెచ్ఎం నాగ దేవి భాయ్, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగృహం లేని లబ్ధిదారులు ఈనెల 30వ తేదీలోగా పిఎంఏవై గ్రామీణ పథకం కింద పేరు నమోదు చేసుకోవాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో పక్కా గృహంలేని అర్హులైన లబ్ధిదారులందరూ ఈనెల 30వ తేదీలోగా పిఎంఏ వై 2.0 గ్రామీణ పథకం కింద పేరు నమోదు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు తెలిపారు. గ్రామీణ పథకం కింద పేరు నమోదు చేసినట్లయితే ,రాబోయే నాలుగు సంవత్సరాలలో గృహములు మంజూరు చేయబ డునని తెలిపారు. సర్వేలో నమోదు చేయకపోతే రాబోయే నాలుగు సంవత్సరాలలో, ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉండదని తెలిపారు . పి ఎం ఏ వై 2.0 గ్రామీణ పథకం కింద యూనిట్ కాస్ట్ లక్ష 20,000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయబడునని, ఎం జిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా 90 రోజులు పని దినములు గాను 27,000 వేలు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం కొరకు ?12,000 రూపాయలు మంజూరు చేయబడునని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న లక్ష ,80,000 యూనిట్ కాస్ట్ కన్నా అదనంగా,ఆర్థిక సహాయం చేసే అవకాశాలు ఉన్నాయని ,ఈ అవకాశాన్ని మండలంలోని పక్క గృహం లేని లబ్ధిదారులందరూ సచివాలయానికి వెళ్లి 2.0 గ్రామీణ పథకం నందు పేరును నమోదు చేసుకోవాల్సిందిగా అధికారులు తెలియజేశారు.

## ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామం వద్ద గల శ్రీ ప్రసన్నాంజనేయ. స్వామి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహమునకు తమలపాకులతో. పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు మహిళలు తీర్థప్రసాదాలను స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసి ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకర్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గరిక శ్రీనివాసరావు, మొగిలి ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ హరికృష్ణ ,భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధి.కి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ కోరారు .శుక్రవారం మండల పరిధిలోని ఈమని గ్రామంలో ఇంటి పన్నును చెల్లించుకుని రసీదును అందజేశారు. ఇంటి పన్నును చెల్లించి, పంచాయతీల అభివృద్ధికి చేయూతన 0దించాలని డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ. అన్నారు .

# విద్యార్థినిని సత్కరించిన దోస్త్

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:**దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల విద్యార్థినిని దోస్త్ అధ్యక్షులు శుక్రవారం సత్కరించారు. గ్రామమునకు చెందిన జి .విష్ణుప్రియ ఆటపాటలతో పాటు చదువులో ముందంజలో ఉండడంతో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ సత్కరించారు . బెస్ట్ స్టూడెంట్లు మరింతగా రాణించాల.నే విధంగా ప్రోత్సహించడం విద్యార్థు నులను ఆకట్టుకుంది. చదువులో ముందంజలోనున్న విష్ణ ప్రియ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ అన్ని విభాగాలలో ముందు ఉండే విధంగా కృషి చేయాల నే తపనతో ,ఎవరికి వారు ముందుకెళ్లాల నే సదుద్దేశం విద్యార్థు నుల మనసుల లో బలంగా ఉంటుంద నేఅభిప్రాయంతో బెస్ట్ స్టూడెంట్ జి విష్ణు ప్రియను సత్కరించారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్వో ఐ .సునీత , ఎం ఈ ఓ లు కే. లక్ష్మీనారాయణ, కాజా శ్రీనివాసరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి,ప్రొఫెసర్ బి. లలితానంద ప్రసాద్, గ్రంథాలయ అధికారి బి. జ్యోతి విద్యార్థు నులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డిప్యూటీ ఈవో జి. శాంతకుమారి

**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామంలోని బాలి కోన్నత పాఠశాలను శుక్రవారం డిప్యూటీ ఈవో శాంతకుమారి సందర్శించారు .పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు .పాఠశాల లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం. మరింతగా కృషి చేయా.లని అన్నారు. తదుపరి పదవ తరగతి విద్యార్థు నులకు మోటివేషన్ పై అవగాహన కలిగించారు . లక్ష్య సాధనగా, పట్టుదలతో అర్థవంతమైన రీతిలో చదివితే ఫలితాలు అవే వస్తాయని ,ఆ దిశగా విద్యార్థు నులు సాధన చేయాలని విద్యార్థు నులకు శాంత కుమారి. సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ .శోభాదేవి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థు నులు ఉన్నారు.

# యార్డు ఆదాయ మార్గాలపైనే దృష్టి

**యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి జేవి సుబ్బారావు. యార్డు. అభివృద్ధి తన ధ్యేయం . యార్డులో. ధరలు పెరుగుదల, తో పాటు ఊపందుకుంటున్న క్రయ విక్రయాలు..**

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** పసుపుకు పేరొందిన దుగ్గిరాలయార్డు కుఆదాయ మార్గాలపైదృష్టి పెడుతూ ,యార్డు ను అభివృద్ధి చేయడంలో ముందుకు పోతూయార్డ్ లో పసుపు రాశులతోపాటు కార్మికులు, కర్షకులు, హమాలీలతో అనునిత్యం రద్దీగా ఉండే విధంగా. తీర్చిదిద్దాల నే తపనతో. యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి జే వి సుబ్బారావు ముందుకు వెళ్తున్నారు. పసుపు ధరలలో నిన్నటి వరకు నెలకొన్న మాంద్యం విడనాడి ,ధర.లు ఊపొందుకోవడంతో, రైతులు తమ వద్దనున్న పసుపును అమ్మి సొమ్ము చేసుకోవడం చాలా . శుభపరిణామం అనిపిస్తుంద 0టున్నారు. వరి పంట రానున్న నేపథ్యంలో యార్డు ఆదాయంపై గురిపెట్టి ఆదాయ మార్గాలపై యార్డు ఉన్నతి శ్రేణి కార్యదర్శి జే వి సుబ్బారావు అన్వేషణ ప్రారంభించారు., ఆదాయమును పెంచుకునేందుకు తాపత్రయపడుతున్నారు. పసుపు . ధర 13,500 రూపాయలు పలుకుతుండగా కొత్త పంట రానున్న తరుణంలో, ఉన్న పంటను అమ్ముకుంటేనే రైతుకు లాబ సాటిగా ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు . ఎగుమతులు దిగుమతులు పుష్కలంగా ఉండడంతో పాటు ధరలు ఊపొందుకుంటున్న నేపథ్యంలో, మరింతగా ధరలు పెరుగుతాయ. నే అభిప్రాయం రైతులలో ఉన్నప్పటికీ, పాత సరుకులు అమ్ముకుంటేనే కొత్త పంటకు డిమాండ్ ఏర్పడడం ద్వారా ,ధరల్లో మార్పు రావడం తధ్యమంటున్నారు. యార్డు పరిధి తో పాటు గోడౌను , వేర్ హౌస్ ల లో నిల్వచేసిన పసుపు లక్ష బస్తాలు మేర ఉన్నప్పటికీ ,రైతాంగం వద్ద పెరిగే ధరల కోసం నిలువ చేసిన పసుపు కూడా, పసుపును, క్రయవిక్రయాలు జరిపితే, మరింతగా ధర రానున్నద నే ఆశా భావాన్ని. వ్యక్తం చేస్తున్నారు .నూతన ఏడాదిలో పసుపులో నెలకొన్న అనిచ్చితస్థితి తొలగిపోయి, పసుపు విక్రయాలు ఊపొందుకొని. దుగ్గిరాల మార్కెట్ యార్డులో పసుపు రాశుల తో, కార్మికులు కర్షకులు, హమాలీలతో అనునిత్యం రద్దీగా ఉండాలని, ఆ రాక కోసం, ఈనాటి ఈ యార్డ్ఉన్నతశ్రేణి కార్యదర్శి జే వి .సుబ్బారావు తోపాటు పాలకవర్గం కృషి చేయడం యార్డు అభివృద్ధికి, రైతంగానికి ఎంతో లాభ సాటిగా. ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనిపిస్తుందనీ, ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టడం శుభ పరిణామం అనే భావన కలుగుతుంది .

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :**పుస్తక పఠనం వలన ఏకాగ్రత పెరుగుతుందని జ్ఞానం, మానసిక ఆరోగ్యం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెనాలి మండల విద్యాశాఖ అధికారి వి. జయంత్ బాబు తెలిపారు. గురువారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి వి .జయంత్ బాబు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చరవాణి వాడకం విపరీతంగా పెరిగిపోయిందని విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందాలన్నారు. అవసరానికి మాత్రమే చరవాణి వినియోగిస్తూ గ్రంథాలయాలు తరచూ సందర్శించి మంచి పుస్తకాలు చదవాలని సూచించారు. జిల్లా శాఖ గ్రంథాలయ కార్యదర్శి వంకధార సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ ఈ వారం రోజులు విద్యార్థులతో, ప్రముఖుల ప్రసంగాలతో గ్రంథాలయాలు కళకళ లాడాయని ఇదే విధంగా ప్రతిరోజు గ్రంథాలయాలకు వస్తూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలన్నారు. వారోత్సవాల సందర్భంగా ప్రతిరోజు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు బహుమతులను అందజేశారు. సరస్వతీదేవి , చిన్నారి పెళ్లికూతురు, రాణి రుద్రమదేవి ఫాన్సీ డ్రెస్ వేషధారణలో పాల్గొన్న ప్రైమరీ స్కూల్ చెంచుపేట విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, తన్నీరు శివశంకర్, అలపర్తి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ షరీఫ్, మున్సిపల్ బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్, చెంచుపేట ప్రైమరీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## మైనర్ బాలిక వివాహ ఘటనలోని నిందితుల అరెస్టు

### డీఎస్పీ జి భానోదయ వెల్లడి




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**మైనర్ బాలిక వివాహానికి కారణమైన బాలిక నాయనమ్మ, వరుడు తల్లిదండ్రులు,చర్చి పాస్టర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డిఎస్పి జి భానోదయ తెలిపారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తురకపాలెం గ్రామానికి చెందిన కొరివి దానియేలు(26),బాలిక(13) గారికి తురకపాలెం గ్రామంలో మే 9వ,తేదిన మైనర్ బాలిక వివాహం జరిగింది. మైనర్ బాలిక తురక పాలెం పంచాయతీ సెక్రటరీకు అందించిన సమాచారం మేరకు వివాహ ఘటనకు సంబంధించి చైల్డ్ వెల్ఫేర్, ప్రొటెక్షన్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు కొరివి దానియేలు, కొద్ది శాంసన్,కొరివి నిర్మలలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలను రక్షించడానికి, వారికి మంచి విద్య నేర్పించి సమాజంలో సముచిత స్థానం కల్పించడానికి ఎన్నో పథకాలను, సదుపాయాలను తీసుకుంటున్నారు. బాలికంటే భారం కాదు బాలికంటే భవిష్యత్తు అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలి తెలిపారు.

## నారా కోడూరులో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జడ్పిసిఈఓ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**మండలంలోని నారాకోడూరు గ్రామాన్ని గురువారం జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వి జ్యోతి బస్సు సందర్శించ్చారు . ఆయన గ్రామంలో తిరిగి పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి ఊహారాణి తెలిపారు . ఇంటి వ్యర్థపు నీటి నిర్వహణ సౌకర్యాలను పరిశీలించిన సి ఈ వో మురుగుపారుదల నిర్వహణ పనులు, ఇంకుడు గుంటల ఆవశ్యకత గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు .అలాగే ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన తరువాత చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును సందర్శించారు . సంపద తయారీ కోసం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ దగ్గర మరింత సమర్థవంతంగా చేయవలసిన విధానాల ఏర్పాట్ల గురించి పంచాయితీ సిబ్బందికి పలు సూచనలు చేశారు . అనంతరం గ్రామ సచివాలయ పరిసరాలను పరిశీలించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెలగా సాంబశివరావు , ఎంపీడీవో టి ఊహారాణి , డిప్యూటీ ఎంపీడీవో ఎం రవిశంకర్ , ఎం సి ఓ ఎస్ బి ఎం ప్రసాద్ జి , పంచాయతీ కార్యదర్శి రవితేజ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## పైప్పులైను లీకు మరమత్తులు వెంటనే పూజ చేయండి:

### కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**తక్కెళ్లపాడులోని గుంటూరు నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ రిజర్వాయర్ కి వెళ్లే ప్రధాన పైప్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తు పనులను నిర్దేశిత గడువుకి ముందే పూర్తి చేసి సరఫరా పునరుద్ధరణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హెడ్ వాటర్ వర్క్స్ లో జరుగుతున్న పైప్ లైన్ లీకు మరమత్తు పనులను కమిషనర్ తనిఖీ చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ హెడ్ వాటర్ వర్క్స్ నిలిపివేయడం వలన 90 శాతం నగరనికి త్రాగునీటి సరఫరా నిలిచిపోతుందన్నారు. కనుక మరమత్తు పనులను నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గడువుకి ముందే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పనుల ప్రాధాన్యత దృష్ట్యా ఈఈ కోటేశ్వరరావు నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

## శాఖా గ్రంథాలయంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా శాఖ గ్రంథాలయ లో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, పాటల పోటీలు, వకృత పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, నిర్వహించారు. ప్రతిరోజు గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు లైబ్రరీ యన్ మహమ్మద్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ నిర్ణీతలుగా జడ్పీ హైస్కూల్ హెచ్ఎం రమణ పాల్గొని వారికి ఎన్నో సూచనలు సలహాలు అందించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు రమణ పెదకూరపాడు గ్రామ సర్పంచ్ రాజు పలువురు పెద్దలు పాల్గొన్నారు.

# ఏ ఈ ఎల్ సి ఆరోపణలన్నీ అవాస్తవాలే.... వారికి ఆస్తులపై ప్రేమే తప్ప పాఠశాల అభివృద్ధి ఎక్కడ....

## - సూటిగా ప్రశ్నించిన అభివృద్ధి కమిటీ





**యడ్లపాడు మేజర్ న్యూస్ :** యడ్లపాడు లూథరన్ హై స్కూల్ ప్రాంగణంలో గురువారం పాఠశాలకు సంబంధించి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల దాతల వారసులు, అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు హాజరయ్యారు. ముందుగా స్కూలు అభివృద్ధి సంఘం కార్యదర్శి ముత్తవరపు రామారావు మాట్లాడుతూ 1952లో పాఠశాల నిర్మాణానికి శ్రీకారం జరిగిందని 1956లో ఏ ఈ ఎల్ సి కు నిర్వహణ బాధ్యత మాత్రమే అప్పగిస్తున్నట్లు లిఖితపూర్వకంగా నాటి పెద్దలు ఇచ్చినట్లు తెలిపారు. విద్యా సంస్థ నిర్మాణం తర్వాత నిర్వహణ బాధ్యత నిమిత్తం అప్పగించాల్సిన పరిస్థితి వివరాలు తెలిపారు. నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన ఏ ఈ ఎల్ సి తొలిత విద్యాసంస్థను బాగానే నడిపిందన్నారు. అయితే గత 20 ఏళ్లుగా దీని నిర్వహణ బాధ్యతలను పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఏ ఈ ఎల్ సి కు ఇక్కడ ఆస్తులపై ఉన్న ప్రేమ పాఠశాల అభివృద్ధి పై లేకపోవటం బాధాకరమన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాలను అభివృద్ధి చేసేందుకే కమిటీ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. కమిటీ ఏర్పడ్డాక దాతలు, ప్రభుత్వం నుండి విరాళాల సేకరణ, నిధుల వినియోగం పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. గత పదేళ్ల నుండి లూథరన్ విద్యాసంస్థ ప్రగతి క్షామదశకు చేరిందన్నారు. 2011లో ఏ ఈ ఎల్ సి వారిని అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలపడం జరిగిందన్నారు. ప్రధానంగా పాఠశాల శిథిలావస్థకు చేరిందని, చుట్టూ ప్రహరీ లేదని, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని, వీటి ఫలితంగా ఇతర పాఠశాలలకు గ్రామంలోని విద్యార్థులు వెళ్తున్నట్లు వారి దృష్టికి తెచ్చామన్నారు. అయినా ఏ ఈ ఎల్ సి నేటికీ వాటిపై పరిష్కార దిశగా ఏ చర్య చేపట్టలేదు అన్నారు. 2021 లో జిల్లా పరిషత్ హై స్కూల్ యడ్లపాడు లో ఏర్పడిందని, దానికి కారణం ఏ ఈ ఎల్ సి నిర్లక్ష్య వైఖరి అంటూ ఆరోపించారు. ప్రస్తుతం పర్సన్ ఇన్చార్జిలమని వచ్చిన వారిని కూడా కమిటీ సభ్యులు న్యాయం కోసం కలిసి చర్చించినట్లు చెప్పారు. కానీ అభివృద్ధి కమిటీపై అబాండాలు వేస్తూ అసత్య ఆరోపణలు పూనుకోవటం దారుణమన్నారు. లూథరన్ హై స్కూల్ హై స్కూల్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపిస్తున్న సంఘం ప్రతినిధులు ఆనాడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. కేవలం అభివృద్ధి కమిటీ దృష్టికి రాగానే కౌలుదారులకు స్వాధీనం అయిన 12 ఎకరాలకు నష్టపరిహారం సదరు కౌలు రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి విద్యాసంస్థ ఆస్తుల్ని లక్షలు ఖర్చుపెట్టి తిరిగి రాబట్టుకున్న పరిస్థితి జరిగిందన్నారు. అభివృద్ధి కమిటీ విద్యా సంస్థ స్థలాలను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని, ల్యాండ్ మాఫియా అని, దౌర్జన్యంగా పాఠశాలను ఊహిస్తున్నారు అంటూ నిందారోపణలు చేసింది ఏ ఎల్ సి ప్రతినిధులు కాదా అని ప్రశ్నించారు. తీరా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి వారి అసత్య ఆరోపణలను గుర్తించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరంలో పూర్తిగా విద్యార్థుల చేరికలు సున్నాకు చేరాయని విద్యాశాఖ గుర్తించి క్లోజింగ్ ఆర్డర్స్ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. గత ఐదేళ్ల నుండి పాఠశాలలో విద్యార్థులు ఎవరు చేరకపోవటానికి కారణం అభివృద్ధి కమిటీ నా లేక ఏ ఈ ఎల్ సి నిర్లక్ష్య వైఖరి నా అంటూ సభా ముఖంగా ప్రశ్నించారు. ఇటీవల ఆర్జెడి పాఠశాలను సందర్శించి ఇక్కడ ఉపాధ్యాయులను వేరొక పాఠశాలకు సర్దుబాటు చేస్తూ రిలీవింగ్ ఆర్డర్లను సైతం ఇచ్చారన్నారు. బాధ్యతగా విద్యార్థులను చేర్చుకొని వసతులు కల్పిస్తే పాఠశాల మూతపడాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. మూతపడిన పాఠశాల ను ప్రభుత్వానికి అప్పగించి ఐటిఐ, లేదా ఉన్నత విద్య, నైపుణ్యాల శిక్షణ వంటి విద్యా కేంద్రంగా మార్పు చేసేందుకు అభివృద్ధి కమిటీ కృషి చేస్తుందన్నారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్కు సైతం లిఖితపూర్వకంగా కమిటీ సభ్యులు రాసి ఇవ్వటం జరిగిందన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లూథరన్ హై స్కూల్ సమస్యపై చొరవచూపి ఏ ఈ ఎల్ సి నుంచి విడిపించి ప్రభుత్వానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి విద్యా కేంద్రంగా మార్పు చేయాలని వేదికపై నుంచి కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ యడ్లపాడు కు కక్షలు, కార్పణ్యాలు అల్లర్లు, అలజడులు జరిగిన చరిత్ర లేదన్నారు. యడ్లపాడు గ్రామ ప్రజలు చైతన్యవంతులని ప్రతి సమస్యను సమన్వయంతో పరిష్కరించుకొని విజ్ఞత కలిగి ఉన్నారన్నారు. న్యాయ విభాగంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి సైతం నూతన హైస్కూల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం దారుణం అన్నారు. యడ్లపాడు లూథరన్ హై స్కూల్ అభివృద్ధి కమిటీని గ్రామ పెద్దలను యూదులతో సాతానులతో పోల్చి పోస్టర్లను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం బాధాకర మన్నారు. అయినా ఆయనకు మంచి మనసును ప్రసాదించాలని ఏసుక్రీస్తును తాము ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఏ ఈ ఎల్ సి వారు అభివృద్ధి కమిటీకి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని వాగ్దానం చేసినది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. దశాబ్దాల నుంచి అభివృద్ధి చేయకుండా రెండేళ్లు దేశవ్యాప్తంగా వచ్చిన కరోనా విపత్తు వల్లే తాము పాఠశాలను అభివృద్ధి చేయలేక పోయామని, అభివృద్ధి కమిటీ తమ అభివృద్ధిని అడ్డుకున్నట్లు చెప్పటం హాస్యాస్పదమన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఏ ఈ ఎల్ సి కబంధహస్తాల హై స్కూల్ ని విముక్తి చేసి నాటి పెద్దల ఆశయాలను ఫలించేలా ఇక్కడ విద్యా క్షేత్రాన్ని నెలకొల్పాలని ఆకాంక్షించారు అందుకు గ్రామస్తులందరూ పార్టీలకు వర్గాలకు అతీతంగా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే గ్రామీణ ప్రాంత నిరుపేద కుటుంబాల పిల్లలకు మేలు జరుగుతుందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎల్ల సునీల్ మాట్లాడుతూ. ఏ ఈ ఎల్ సి అతిపెద్ద సౌవార్తిక సంఘం అని అయితే ఆ సంఘం వలన ఎందరో విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగారన్నారు.

### వారిలో తాను ఒకరన్నారు

లూథరన్ హై స్కూల్ కు చెందిన పొలాన్ని దున్నేందుకు కొందరు ట్రాక్టర్ పై రాగా పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు వారిని అడ్డుకొని ఆస్తిని కాపాడటం జరిగిందన్నారు. ఆ నేపథ్యంలోనే హై స్కూల్ అభివృద్ధి కమిటీ ఏర్పడటానికి కారణమైందన్నారు. యడ్లపాడు హై స్కూల్ ఆస్తులకు ఏ ఈ ఎల్ సి సంస్థకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వారికి కేవలం నిర్వహణ బాధ్యత మాత్రమే నాడు తమ పెద్దలు ఇచ్చినట్లు చెప్పారు. ఇక్కడ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్లాట్లుగా విభజించి హైస్కూల్ ఆస్తులను విక్రయిస్తున్నారని చెప్పిన ఆరోపణలన్నీ అవాస్తవాలున్నారు. కమిటీ సభ్యులకు ఆ అవసరమే లేదన్నారు రాదన్నారు. కమిటీ గ్రామస్తులు పెద్దలు పూర్వ విద్యార్థులు అందరిదీ దీనిని గొప్ప విద్యా క్షేత్రంగా మలిచి పూర్వవైభవాన్ని తీసుకురావాలన్నదే ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ఆదిశగా ఏ ఎల్ సి ప్రతినిధులను అధికారులను కలిసి చర్చిస్తామని అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం చల్లా యజ్ఞేశ్వర రెడ్డి, డాక్టర్ పోపూరి రమేష్, దాసరి వరహాలు, బెజ్జం రాజశేఖర్, పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, కారు చోల రోశయ్య, డి సూర్య ప్రకాష్ రావు, ప్రసంగించారు. వేదికపై నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు రామారావు, చెరుకూరి సృజన, డాక్టర్ పోపూరి రమేష్, పోపూరి వెంకటరత్నయ్య, తాడిపర్తి చెంచారెడ్డి, దాసరి వరహాలు, జరుగుల శంకర్రావు, కాసు రామస్వామి రెడ్డి, తవ్వ వెంకట నర్సు తదితరులు ఉన్నారు.

# కార్తీక మాసం నగర సంకీర్తన ముగింపు



**మాచవరం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరం మేజర్ గ్రామపంచాయతీలో ఆర్యవైశ్యులు కార్తీకమాసాని పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్తీక దామోదర స్వామి వారికి మంగళ హారతి గురువారంతో ముగిసింది. కార్తీక మాసంలో ఆర్యవైశ్యులు తెల్లవారుజా మున నగర సంకీర్తన కార్యక్రమం సందర్భంగా పాటలు పాడుకుంటూ సంకీర్తనను చేస్తారు. ముగింపు గురువారం కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రమాదాల నివారణకే వాహనాల తనిఖీ

## - సీఐ సాంబశివరావు



**తెనాలి మేజర్ న్యూస్ :** పట్టణంలో త్రీ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ గురువారం కొనసాగించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదక నివారణకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు వెల్లడించారు. చెంచుపేటలోని ఉమేష్ చంద్ర ఉమేష్ సెంటర్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువ మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గమనించి లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన చెప్పారు. అనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి రోడ్డు వెంట ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కల్గించవద్దని, కాలువ దాటి ముందుకు రావద్దని హెచ్చరించారు. తొలగించకపోతే జేసీబీ సహాయంతో తొలగిస్తామన్నారు. రిలే స్టేషన్ వద్ద రోడ్డు వెంబడి ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. ఆయన వెంట ఎస్ఐలు కరీముల్లా, ప్రకాశరావు, సిబ్బంది ఉన్నారు.

# మాదకద్రవ్యాలు తీసుకుంటే యువత భవిత చిత్తు

## జీవితాలు నాశనం చేసుకోవద్దని రమేష్ హితవు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గురువారం పాత గుంటూరు లోని ప్రభుత్వ బాలుర (ఉర్దూ) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకుమాదకద్రవ్యాలు - ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెరస్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. క్షణ కాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం 1972 పోలీసు శాఖకు అందించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ బాలుర (ఉర్దూ) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి హవీల మాట్లాడుతూ "మాదకద్రవ్యాలు - ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు, వారి చేతులమీదుగా మొదటి బహుమతి విజేత మీ బుజ్జమ్మ, రెండోవ బహుమతి విజేత ఓ శృతి, మూడోవ బహుమతి విజేత డి సాయికిరణ్, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో ప్రభుత్వ బాలుర ( ఉర్దూ) ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వసుంధర దేవి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం..పుస్తక దేవాలయం

## ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గ్రంథాలయం అంటే పుస్తక దేవాలయం అని విజ్ఞానసముపార్జనకు సోపానములని మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు. రాఘవేంద్ర రావులు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని వైయస్సార్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో వారు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పాఠ్యాంశాలతో పాటు గ్రంథాలయంలో ఉండే పుస్తకాలను చదవటం కూడా విద్యార్థి స్థాయి నుంచి అలవర్చుకోవాలని విద్యార్థులకు వారు సూచించారు. వారోత్సవాల లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ క్విజ్, పోటీలు, ఆటల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. గ్రంథాలయాధికారి రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల విజయవంతానికి కృషి చేసిన అధికారులకు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాల్గొన్న విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచికంటి వెంకటేస్వర్లు, ఉమా మహేశ్వరరావు , విశ్రాంత గ్రంథాలయ అధికారి కె వాణి, అన్ని పాఠశాల ల నుండి విద్యారులు ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది రజని పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** యడ్లపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు వేడుకలు సందర్భంగా విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతలపాటి కాళిదాసు, తాడిపర్తి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్లూరి సంజీవరావు అనూష తదితరులు పాల్గొన్నారు.... చివరిగా గ్రంథాలయ అధికారి సిహెచ్ అంజమ్మ అధ్యక్షతన వందన సమర్పణ చేసి ముగింపు వేడుకలు చేశారు.



## అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళ

**తెనాలి మేజర్ న్యూస్ :** అనుమానాస్పదంగా తిరుగుతూ ఓ హత్య కేసులో నిందితురాలు పోలీసులకు పట్టుబడింది. తెనాలి వన్ టౌన్ సీఐ వి. మల్లికాజర్జురావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలో ఓ మహిళ అనుమానాస్పదంగా తిరుగుతోందని స్థానికులు డయల్ 112కు ఫక్షన్ చేసి సమాచారమిచ్చారు. అక్కడకు వెళ్లిన వన్ టౌన్ పోలీసులు విచారించగా తనపేరు లక్ష్మీ భవాని అని చెప్పింది. ఆమె గురించి పూర్తిస్థాయిలో విచారించగా చుండూరు పోలీస్‌స్టేషన్‌లో ఓ హత్య కేసులో నిందితురాలిగా తేలడంతో చుండూరు పోలీసులకు అప్పగించారు.

## లలిత హాస్పిటల్ లో ఇంటర్నేషనల్ మెన్స్ డే నిర్వహణ
### రాయితీపై పురుషుల ఆరోగ్య శిబిరం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఇంటర్నేషనల్ మెన్స్ డే పురస్కరించుకొని లలిత ఆసుపత్రి, గుంటూరులో గురువారం పురుషులకు లలిత హాస్పిటల్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇంటర్నేషనల్ మెన్స్ డే (అంతర్జాతీయ పురుషుల దినోత్సవం) సందర్భంగా 2025 నవంబర్ 19 నుంచి 25 వరకు గుంటూరు లలితా ఆసుపత్రిలో పురుషుల ఆరోగ్య స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభించారు.. ఈ శిబిరాన్ని అడ్వాన్స్డ్ కార్డియోవాస్క్యులర్ ఇంటర్వెన్షన్ విభాగం అధిపతి డా. పొలవరపు అనురాగ్ ప్రారంభించారు. డా.అనురాగ్ మాట్లాడుతూ, పురుషులు రోజువారీ జీవితంలో ఎదుర్కొనే సవాళ్లు, ఒత్తిడి, అలవాట్లు , జీవనశైలి కారణంగా బిపి, డయాబెటిస్, గుండె సమస్యలు, పక్షవాతం త్వరగా గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనికోసం ఈ శిబిరం లో బిపి, బ్లడ్ షుగర్, బి ఎం ఐ, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, సీరం క్రియాటినిన్ పరీక్షలు ఉచితంగా చేయబడును. అవసరమైన వారికీ ఇతర పరీక్షలు 50% రాయితీతో అందించబడతాయి. ఎవరు ఈ శిబిరం ఉపయోగించుకోవాలి? 30 సంవత్సరాల పైబడిన పురుషులు, ముఖ్యంగా బిపి లేదా షుగర్ ఉన్నవారు, కుటుంబంలో డిపి, షుగర్, గుండెజబ్బులు లేదా పక్షవాతం ఉన్నవారు, ధూమపానం లేదా మద్యం అలవాటు ఉన్నవారు, గురక పెట్టేవారు/నిద్రలో శ్వాస ఆడకపోవడం ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలు, ఊబకాయం, గైనీకోమాస్టియా, హెర్నియా, లైంగిక ఆరోగ్య సమస్యలు, వెరికోస్ వీన్స్, ఉన్నవారు ఈ శిబిరం ద్వారా ప్రయోజనం పొందవచ్చుని చెప్పారు. శిబిరప్రారంభోత్సవ కార్యక్రమానికి డా.పి.అనురాగ్ (కార్డియాలజీ), యూరాలజిస్ట్ డా. సరవణ కుమార్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.జయదీప్, ప్లాస్టిక్ సర్జన్ డా.రత్నాకర్, జనరల్ ఫీజిషియన్ డా.ప్రదీప్, పల్మనాలజిస్ట్ డా.ఉజ్వల్ జైన్ తదితరులు హాజరయ్యారు. పురుషుల ఆరోగ్యం గురించి అవగాహన పెంపొందించుకోవడానికి ఈ శిబిరాన్ని ఉపయోగించు కోవాల్సిందిగా లలిత ఆసుపత్రి వారు విజ్ఞప్తి చేశారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలంటూ నిరసన

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు, ప్రమోషన్లు, నామిని సమస్య పరిష్కారం చేయకపోతే ఉద్యమిస్తామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ అన్నారు.ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం 59/86, సిఐటియు పెదకూరపాడులో మండల గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు.



## లోడ్ వాహనాలు రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకే
### - కమీషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో హెవీ లోడర్ వాహనాలు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకే అనుమతి ఉందని, నిబంధనలు మీరిన వాహనాలను సీజ్ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ పోలీస్, జిఎంసి అధికారులతో రోడ్ భద్రత కమిటి సమావేశం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ, 150 స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలోని గుంటూరు నగరపాలక సంస్థ గత ఏడాది కాలంగా విస్తృతంగా ప్రజసౌకర్యార్ధం ఎండ్ టు ఎండ్ సిసి లేదా బిటి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. పరిధికి మించి లోడ్ తో భారీ వాహనాలు నగరంలో విశృంఖలంగా రావడం వలన రోడ్, డ్రైన్ నెట్ వర్క్ సిస్టం దెబ్బతింటుందన్నారు. అలాగే వాహనాల్లోని ఇసుక, కంకర రోడ్ల మీద పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆయా వాహనాలను నిలిపి వివరించినా మార్పు లేదన్నారు. ఇక నుండి నగరంలో ప్రవేశించే ప్రధాన మార్గాలు, సెంటర్లలో 24 గంటలు పర్యవేక్షణ చేస్తూ, నిబందనలు మీరి నగరంలోకి వచ్చే భారీ వాహనాలను సీజ్ చేయడానికి ట్రాన్స్పోర్ట్, ట్రాఫిక్ పోలీస్, జిఎంసి సిబ్బంది సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో జరిగే ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణ పనులకు అత్యవసరమైతే జిఎంసి నుండి ప్రత్యేక అనుమతి తీసుకున్న అనంతరమే నిర్దేశిత సమయమానికి ముందు వాహనాలు రావడానికి అనుమతి ఇస్తామన్నారు. నగర ప్రజలు కూడా రాత్రి 10 గంటలకి ముందు, ఉదయం 6 గంటల తర్వాత ఎక్కడైనా భారీ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు నగరంలో గమనిస్తే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కనుక వాహన యజమానులు ప్రజా సౌకర్యార్ధం తీసుకుంటున్న నిర్ణయాలను గమనించి, సహకరించాలని కోరారు. అలాగే నగరంలో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు ఆయా ప్రాంతాల్లో పాయింట్స్ నగర వెండింగ్ కమిటి ఆధ్వర్యంలో గుర్తించి, వాటిని కౌన్సిల్ ఆమోదం కూడా పొందామన్నారు. జోన్లలో వీధి వ్యాపారులను షిఫ్ట్ చేయడానికి జిఎంసి, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త కార్యాచరణ తీసుకోనున్నారని తెలిపారు. నగరంలో పార్కింగ్ జోన్స్ ఏర్పాటు చేసి, వాటిని స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించనున్నామన్నారు. కొత్తపేటలోని వివిధ హాస్పిటల్స్ సెల్లార్ లను పార్కింగ్ కే వినియోగించాలని, రోడ్ల మీద పార్కింగ్ చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఆర్టీఓ శ్రీహరి, ఎంవిఐ సౌజన్య, పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు, వెస్ట్ ట్రాఫిక్ సిఐ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయం పై ఆధారపడి వుంటుంది



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని యడ్లపాడు గ్రామంలోని లూథరన్ పాఠశాల భవిష్యత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం కొనసాగుతుందని రాష్ట్ర మైనార్టీ కమిషన్ యాక్టివ్ చైర్మన్ డాక్టర్ జాషువా డేనియల్ పేర్కొన్నారు.గురువారం ఆయన ఎడ్లపాడు లూథరన్ పాఠశాలను సందర్శించి,పాఠశాల భవనం, ఆటస్థలం, వెనుక వైపు ఖాళీ స్థలాలను పరిశీలించారు. విద్యాశాఖ ఉపాధ్యాయులు రెవిన్యూ అధికారులతో చర్చించి పాఠశాల వివరాలను తెలుసుకున్నారు.పాఠశాల పూర్వ వైభవాన్ని తిరిగి సంతరించుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థుల సమీకరణనుబలోపేతం చేయాలని సూచించారు.తాము కూడా లూథరన్ పాఠశాల విద్యార్థిని అయినందున పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. విద్యాశాఖ ప్రకారం, విద్యార్థుల సంఖ్య లేకపోతే చట్టపరంగా ఏమి చేయలేమని మరియు సహకారం అందించడంలో పరిమితులు ఉంటాయని తెలియజేశారు.పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థుల చేరికను వేగవంతంచేయాలని సూచించారు.రాష్ట్ర మైనార్టీ కమిషన్ ద్వారా అవసరమైన సహాయం అందించడానికి వారు సిద్ధంగా ఉన్నామన్నా రు. పాఠశాల పునర్వైభవం సాధించడానికి సంఘబద్ధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి జస్టిస్, ఏ ఈ ఎల్ సిఅడ్మినిస్ట్రేటర్ జోసఫ్ పిఎస్, రిటైర్డ్ జడ్జి జస్టిస్, ఏ ఈ ఎల్ సి సెక్రటరీ కంట్రోల్ కె రత్నకుమార్, పల్నాడు జిల్లా డిఈఓ ఎల్ చంద్రకళ, స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా ఏడి ఉదయ్ భాస్కర్, నరసరావుపేట డిప్యూటీ డిఈఓ ఎస్‌ఎం సుభాని, ఎడ్లపాడు తహసిల్దార్ జెట్టి విజయశ్రీ,సర్వేయర్ గేరా సురేంద్రనాథ్, డిప్యూటీ పాఠశాల హెచ్‌ఎం బి.ఎస్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహోన్నతమైన కార్యక్రమం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహోన్నతమైన కార్యక్రమం అని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి పేర్కొన్నారు అమావాస్య సందర్భంగా గురువారం మండల కేంద్రమైన పెదకాకాని లో వేంచేసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ హాజీ షహీద్ ఔలియా దర్గా ప్రాంగణంలో గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన దర్గా ప్రాంగణంలో బాజీ బాబా భక్తులకు ఉచిత అన్నదానాన్ని వర్ఫ్ బోర్డ్ సౌజన్యంతో కల్పించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు రాష్ట్రంలో ఎవరు ఆకలితో ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను విస్తృతంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరు ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో దర్గా ఈవో కాజా మస్తాన్ మాట్లాడుతూ దర్గా ప్రాంగణంలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

## ముగిసిన అమ్మవారి లక్ష గాజుల పూజ




అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు గోపి బాబు, సైదులు స్వామి

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు లో కార్తీక మాసం నాలుగో ఆదివారం పురస్కరించుకుని శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి లక్ష గాజుల పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటి రోజు అమ్మ వారిని లక్షా గాజులతో అలంకరించారు. అధే విదంగా నాలుగు రోజుల పాటు జరిగిన లక్షా గాజుల పూజ కార్తీక మాసం చివరి రోజున బుధవారం తో ముగిసింది.నాలుగు రోజుల పూజ కార్యక్రమం లో వేలాది మంది భక్తులు పాల్గొని పండ్లు, ఫలాలతో అమ్మవారి కి నైవేద్యం పెట్టారు.భక్తులు. కొందరు భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. చివరి రోజున ఆలయ ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు తో కలిసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అన్నం సైదులు స్వామి లు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో మండలి దీక్ష స్వామి మర్రిబోయిన సూరిబాబు, తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ సమితి జాతీయ అధ్యక్షులు తోక కృష్ణ స్వామి, అర్చకులు మర్రిబోయిన గురు ప్రసాద్, ఆలయ ఇవో రాజు, అర్చకులు శ్రీనివాసరావు, వసంతరావు,రమణ స్వామి, అమ్మవారి మాలధారణ సమితి పల్నాడు జిల్లా అధ్యక్షులు యలమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై అధికారులు బాధ్యతగా పని చేయాలి

## - రాష్ట్ర మంత్రి మనోహర్

**తెనాలి మేజర్ న్యూస్ :** రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. తెనాలిలోని తెనాలి రామ కృష్ణ కవి కళాక్షేత్రంలో 2025-26 ఏడాది ధాన్యం కొనుగోలుపై గురువారం రాత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మాలని సూచించారు. బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలుకు గ్రామ స్థాయిలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. సంక్రాంతి నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగను రైతులు సంతోషంగా జరుపుకునేలా చూడాలన్నారు. తేమ శాతం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు 50 వేల టార్పాలిన్ పట్టాలను ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. సబ్



కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ సమీక్షకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది కొందరు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కీలక సమావేశమై గైర్హాజరుపై వారికి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీచేస్తామని చెప్పారు. రైతులకు ఇబ్బందులు కల్పించేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పలువురు జిల్లా అధికారులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ అవగాహనతో ముందంజలో వీ.జే. డిగ్రీ కళాశాల విద్యార్థులు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని వీ. జే. డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆత్మకూరు గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆరో రోజున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జీఎస్టీ, దాని అవసరం, దేశానికి కలిగే లాభాలు, ఆర్థిక అభివృద్ధిలో జీఎస్టీ పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రకృతి తల్లితో సమాన గాలి, నీరు, చెట్లు, వాతావరణం మనిషి జీవనానికి ఆధారమన్నారు. ప్రతి పౌరుడు వీటిని కాపాడుకోవడం బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని రక్షిస్తేనే మనల్ని ప్రకృతి రక్షిస్తుందన్న సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ ప్రెగడ రాజశేఖర్




మాట్లాడుతూ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శిఖ శంకర్, గోచిపాత సురేష్, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

## - రూరల్ సీఐ బ్రహ్మం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి రూరల్ సర్కిల్ పరిధిలోని చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని రూరల్ సీఐ బ్రహ్మం హెచ్చరించారు. గురువారం ఆయన రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తో కలసి మంగళగిరి సర్కిల్ పరిధిలోని కురగల్లు గ్రామాన్ని సందర్శించారు. రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ బ్రహ్మం మాట్లాడుతూ... రూరల్ సర్కిల్ పరిధిలోని పొరగల్లు నిడమర్రు మార్గం గుంతలు మయంగా మారడంతో తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంద ని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు సైతం మృతి చెందినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారి మార్గంలో గుంతలను పూడ్చించడం జరిగిందన్నారు. చిరు వ్యాపారులు తమ దుకాణాల ఎదుట వాహనాలను నిలపకుండా చూడాలని, ఒకవేళ దుకాణాల ఎదుట



వాహనాలు నిలిపితే ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

# ఈనెల 23 న వడ్డేశ్వరంలో కాపు వారి కార్తీక వన సమారాధన మహోత్సవం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవం ఈనెల 23వ తేదీ ఆదివారం మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలోని బొంబుల నాయుడు తోటలో నిర్వహిస్తున్నట్లు కాపు జె ఏ సి నాయకులు జొన్న రాజేష్ తెలిపారు. గురువారం సాయంత్రం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ 23వ తేదీన జరిగే కాపు వారి కార్తీక మాస వన సమారాధన మహోత్సవానికి కాపు కుటుంబ సభ్యులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. కార్తీక వన సమారాధనలో పిల్లలకు ఆటల పోటీలు, మహిళలకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో




మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తిరుమల శెట్టి మురళీకృష్ణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, కాపు రక్షణ వేదిక నాయకులు చందు భవన్నారాయణ, జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి రాము, కాపు చైతన్య రథం నాయకులు పులిగడ్డ సత్యనారాయణ, తోట సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం పొగమంచులో అప్రమత్తంగా ఉండండి

## వాహనదారులకు ఎస్సై షేక్ సమందర్ వలి సూచనలు



వెల్దుర్తి మేజర్ న్యూస్ : చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వెల్దుర్తి ఎస్సై షేక్ సమందర్వలి సూచించారు. ఈ సీజన్లో ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు ఎక్కువగా కమ్ముకునే అవకాశం ఉండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు వేగం నియంత్రణలో ఉంచడం, హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా ఉపయోగించడం, అలాగే హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు స్పష్టంగా కనిపించకపోవడంతో ఇతర వాహనాలకు భద్రదూరం పాటించాలని, అనవసర ఓవర్‌టేక్‌లు మానుకోవాలని ఎస్సై సమందర్వలి సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, పోలీస్ శాఖ సూచనలు పాటిస్తే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. చలికాలంలో రోడ్డు భద్రత పట్ల ప్రతి వాహనదారుడు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఎస్సై షేక్ సమందర్వలి స్పష్టం చేశారు.

# ఉరి వేసుకుని ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం అంబటి నగర్ లో ఓ ల్యాబ్ టెక్నీషియన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... యర్రబాలెం అంబటి నగర్ కు చెందిన సన్నాయిల శివ (24) అనే యువకుడు విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. విజయవాడలోనే ఓ రూమ్ అద్దెకు తీసుకుని వారానికి ఒకసారి యర్రబాలెం అంబటి నగర్ లో నివశించే తల్లి శ్రీలక్ష్మి వద్దకు వచ్చి వెళుతుంటాడు. ఈ నేపథ్యంలో ఏమి జరిగిందో తెలియదు కానీ బుధవారం యర్రబాలెంలోని తల్లి శ్రీలక్ష్మి నివాసంలోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తల్లి శ్రీలక్ష్మి మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ ఘటన ప్రాంతానికి చేరుకొని శివ మృతదేహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.